నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
1
గురువారం | జనవరి 04, 2024 | www.navatelangana.com

ఆవాస ప్రాంత పాఠశాల ప్రారంభం

నవతెలంగాణ- రామారెడ్డి

మండలంలో ఉప్పల్వాయి పరిసర ప్రాంతంలోని ఇటుక బట్టీల వద్ద బుధవారం ఆవాస ప్రాంత పాఠశాలను విద్యాశాఖ అధికారులు ప్రారంభించారు. సిఆర్పి మహమ్మద్ చేసిన సర్వేలో భాగంగా 16 మంది బడీడు పిల్లలను గుర్తించి, అధికారులకు సమాచారం ఇవ్వగా, ఆవాస ప్రాంత పాఠశాలను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా సెక్టోరియల్ అధికారులు వేణు శర్మ, శ్రీపతి, ఎంఈఓ యోసేప్, ఉప్పల్వాయి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్, చంద్రశేఖర్, సి ఆర్ పి మహమ్మద్, వివి వెంకటేష్, ఇటుక బట్టి యజమాని గోవింద్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.


ఆవాస ప్రాంత పాఠశాలలో చిన్నారులు

కొనసాగుతున్న దరఖాస్తుల స్వీకరణ

ఐదో రోజు 1,00,205 దరఖాస్తులు

నవతెలంగాణ-నిజామాబాద్/కామారెడ్డి

ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుంది. దరఖాస్తుల సంఖ్య కొంత మేర తగ్గింది. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా ఐదో రోజు బుధవారం 66,421 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. ఐదు రోజులకు గాను 3,52,312 దరఖాస్తులు వచ్చాయి. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా 33,784 దరఖాస్తులు రాగా.. ఐదు రోజులకు గాను 1,92,525 దరఖాస్తులు వచ్చినట్టు అధికారులు తెలిపారు. మరో రెండు రోజులు మాత్రమే గడువు ఉందని, దరఖాస్తు చేసుకోని వారు తొందరగా చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.


తమ తల్లిదండ్రులకు చేదోడుగా ఇటుక బట్టీలో పని చేస్తున్న పిల్లలు

ఇటుక బట్టిలో మగ్గుతున్న బాల్యం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలం ఎరాజ్ పల్లి గ్రామం సమీపంలో గల ఇటుక బట్టీలలో పనిచేయడానికి సమీప రాష్ట్రాల నుంచి వచ్చిన కూలీల పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు. రోజంతా తల్లిదండ్రులు ఇటుక బట్టిలలో పనిచేస్తుంటే వారి పిల్లలు వారికి చేదోడు వాదోడుగా పనిచేస్తున్నారు. బడిబయటి పిల్లలను, కార్మికుల పిల్లలను ప్రభుత్వం ప్రత్యేక పాఠశాల ఏర్పాటు చేసి చదువు చెప్పిస్తామని పలుమార్లు ప్రకటనలు చేసింది. అలాగే బడిబయటి పిల్లలను గుర్తించడానికి అధికారులు సర్వేలు నిర్వహిస్తున్నారు. కానీ ఈ ఇటుక బట్టీలలో బాలలు పనిచేస్తున్న సంబంధిత శాఖ వారు పట్టించుకోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కనీసం కార్మిక శాఖ అధికారులు తనిఖీలు చేయడం లేదని విమర్శలు వస్తున్నాయి. దాంతో భావి భారత పౌరులుగా ఎదగవలసిన బాలల జీవితాలు ఇటుక బట్టిలలో మగ్గుతున్నాయని పలువురు అంటున్నారు. అధికారులు తక్షణమే స్పందించి ఇటుక పట్టిలను తనిఖీలు చేసి బాలలను పనులు పెట్టుకున్న వారిపై చర్యలు తీసుకోవాలని, వారికి విద్యను అందించే ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.


ఇటుకలను అందిస్తున్న ఓ బాలిక

మనుస్మృతి ఆధారంగా మహిళలపై వివక్ష

- మహిళలకు తగిన రక్షణ ఉన్నప్పుడే సావిత్రిబాయి పూలే ఆశయం నెరవేరుతుంది
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్/కామారెడ్డి

మహిళలకు తగిన రక్షణ ఉన్నప్పుడే సావిత్రిబాయి పూలే ఆశయం నెరవేరుతుందని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేష్ బాబు తెలిపారు. సావిత్రిబాయి పూలే 193వ జయంతి పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని నాందేవ్‌వాడలోని పార్టీ కార్యాలయంలో నివాళి అర్పించారు. ముందుగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం రమేశ్‌బాబు మాట్లాడారు. సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పనిచేసి సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు దురాచారాలను రూపుమాపటానికి భారతదేశంలో ఉన్న సామాజిక వివక్షత మనస్మృతి ఆధారంగా మహిళలను రెండవ తరగతి పౌరులుగా గుర్తించే విధానాలను ఖండిస్తూ చైతన్యం తీసుకురావడానికి బాలికలకు మహిళలకు విద్యా బోధనను అందిస్తూ సమ సమాజం కోసం పరితపించారని అన్నారు. నేటి పాలకులు మహిళలకు తగిన రక్షణ గౌరవం లేకుండా వివక్షతను ప్రదర్శిస్తున్నారని మనుస్మృతి ఆధారంగా నేటి భారత పాలకులు తమ దానాలను కొనసాగించటం మూలంగా మహిళలపై నా దాడులు దౌర్జన్యాలు అఘాయిత్యాలు నేటికీ కొనసాగుతున్నాయని వీటికి వ్యతిరేకంగా మహిళలందరూ ఐక్యంగా తమ హక్కులను కాపాడుకోవడం కోసం నిలదీసినప్పుడే సావిత్రిబాయి పూలేకు నిజమైన నివాళి అర్పించినవారిమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్దివెంకట్ రాములు, జిల్లా కమిటీ సభ్యులు సుజాత, బి అనిల్, విగ్నేష్ ఐద్వా నాయకురాలు అనిత తదితరులు పాల్గొన్నారు.



నిజామాబాద్‌లోని సీపీఐ(ఎం) కార్యాలయంలో..

సావిత్రిబాయి పూలే పోరాట స్ఫూర్తి ఆదర్శంగా తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

కామారెడ్డి : నేటితరం యువత విద్యార్థులు సావిత్రిబాయి పూలే పోరాటస్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని ముందుకు నడవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముదాం అరుణ్ అన్నారు. సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా బుధవారం ఎస్సీ కళాశాల వసతి గృహంలో విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ మనుధర్మం రాజ్యమేలుతున్న రోజుల్లో నిమ్న, బడుగు బలహీన వర్గాలకు ముఖ్యంగా అణగారిన వర్గాలకు చదువుకోవడానికి నిషేధించిన కాలంలోనే చదువు ప్రాముఖ్యత, చదువు అనగారిన వర్గాలను ఎలా పైకి తీసుకువస్తుందని అవగాహనతోనే జ్యోతిబాపూలే సావిత్రిబాయి పూలే కు చదువు నేర్పి పాఠశాల నెలకొల్పి భారతదేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా తీర్చిదిద్దారన్నారు. పూలే స్త్రీ పురుష సమానత్వ, ఆత్మగౌరవ, కుల నిర్మూలన పోరాటాల ద్వారానే ఇప్పుడు ఉన్నటువంటి హక్కులను రాజ్యాంగం ద్వారా పొందగలిగామన్నారు. ఆ కాలంలో ఉన్నటువంటి నిమ్న వర్గాలకు విద్యపై నిషేధం నిర్బంధం ఇప్పుడు లేకపోయినప్పటికీ చదువును మార్కెట్లో సరుకులాగా వస్తువుగా ఈ ప్రభుత్వాలు మార్చాయన్నారు. విద్యా ప్రైవేటీకరణకు కార్పొరేటీకరణకు కేంద్ర ప్రభుత్వ కాషాయీకరణకు వ్యతిరేకంగా అసమానతలు లేని కామన్ స్కూల్ విద్యా విధానం అమలుకై పూలే ఆశయాలను వారి పోరాటాలను స్ఫూర్తిగా తీసుకొని నేటితరం యువత విద్యార్థులు ముందుకు నడవాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు అవినాష్, రాహుల్, నితిన్, సచిన్, విష్ణు, పృథ్వి తదితరులు పాల్గొన్నారు.



కామారెడ్డిలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎస్సీ వసతిగృహంలో నివాళి అర్పిస్తున్న విద్యార్థులు

మెట్రోలో జుక్కల్ ఎమ్మెల్యే ప్రయాణం

- రాహుల్‌గాంధీ స్ఫూర్తి : లక్ష్మీకాంత్‌రావు


మెట్రోలో ప్రయాణిస్తున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-మద్నూర్

జుక్కల్ నియోజకవర్గానికి సంబంధించిన పనులపై సెక్రటేరియట్‌కు వెళ్తున్న ఎమ్మెల్యే లక్ష్మీ కాంతారావు తన కారు ట్రాఫిక్‌లో ఇరుక్కుపోవడంతో మెట్రోలో సెక్రటేరియట్‌కు వెళ్లారు. ఏ పరిస్థితుల వల్ల ప్రజలకు సంబంధించిన పనులు ఆగిపోవద్దనే ఉద్దేశ్యంతో కారు దిగి మెట్రోలో ఎక్కి సామాన్య ప్రజల మధ్య సాధారణ వ్యక్తిలా ప్రయాణం చేయడం పట్ల నియోజకవర్గవాసులు ఆయన కృషిని కొనియాడారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యేను విలేకరులు సంప్రదించగా.. దేశాన్ని దశాబ్దాలుగా పాలించిన కాంగ్రెస్ పార్టీ, ముగ్గురు వ్యక్తులు ప్రధానమంత్రులుగా పనిచేసిన కుటుంబ నేపథ్యంలో నుండి వచ్చిన రాహుల్ గాంధీ తన విలాసవంతమైన జీవితాన్ని వదిలేసి, మత ఘర్షణలతో దేశాన్ని విచ్ఛిన్నం చేస్తూ, దేశ ప్రజల మధ్య విద్వేషాలు నింపుతూ రాజకీయ లబ్ది పొందాలని బీజేపీ చేసిన కుట్రలను తిప్పికొట్టేవిధంగా విద్వేషాన్ని పారద్రోలి దేశ ప్రజల మధ్య ప్రేమను నింపడమే లక్ష్యంగా భారత్ జోడో యాత్రను చేపట్టారని ఆయనను స్ఫూర్తిగా తీసుకున్నట్టు తెలిపారు. దేశాన్ని ఐక్యం చేయడానికి వర్షాన్ని, చలిని, ఎండను లెక్క చేయకుండా ప్రజల మధ్యకు వచ్చి వారి కష్టాలు, బాధలు తెలుసుకుంటూ వారికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భవిష్యత్‌పై భరోసా కల్పించిన రాహుల్ గాంధీ స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి వచ్చినట్టు తెలిపారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే దృఢ సంకల్పంతో జుక్కల్ నియోజవర్గం నుండి పోటీ చేసి గెలుపొందినట్టు తెలిపారు.

చెప్పిందే చేసి చూపుతం

- పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు
- భూముల కబ్జాను బయటికి తీస్తాం
- అదికారులు నిజాయితీగా పని చేయాలి
- రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి


డిచ్‌పల్లి మండలం దూస్గాంలో మాట్లాడుతున్న రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి

నవతెలంగాణ-డిచ్‌పల్లి/మోపాల్

కాంగ్రెస్ పార్టీ చెప్పింది చేసి చూపుతామని, అర్హులందరికీ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి అన్నారు. గత పదేండ్ల పాలనలో పేదలు నిరుపేదలకు అందజేయాల్సిన రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇల్లులు ఇవ్వలేని బీఆర్ఎస్ పార్టీ.. ఆరు గ్యారంటీ పథకాలపై అవాకులు చవాకులు పేలడం దేనికని ప్రశ్నించారు. బుధవారం ఇందల్‌వాయి మండలంలోని గన్నారం, డిచ్‌పల్లి మండలంలోని దూస్గం గ్రామాలలో ప్రజాపాలన గ్రామసభలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భూములను ఇబ్బడి ముబ్బడిగా కబ్జా చేసిన వాటిని బయటకు తీస్తామని, ఎన్నికల సమయంలో సోనియాగాంధీ రాహుల్ గాంధీ, టిపిసిసి అధ్యక్షులు, ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని తప్పకుండా నేరవేర్చుతామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఏ పథకాలను అమలు చేసినా పార్టీలకు అతీతంగా అర్హులైన వారికి అందజేస్తామని, అధికారులు నీతి, నిజాయితీగా పని చేసి పేరు సంపాదించుకుని ఎమ్మెల్యేకు పేరు వచ్చే విధంగా చూడాలని, కోరారు. గతంలో చేసిన వాటికి ఇప్పుడు చాలా వ్యత్యాసం ఉందని, ముడు నెలలో సమయం ఇచ్చానని ఇప్పటికైన తీరు మార్చుకోవాలని పలువురికి సూచించారు. మానవులంతా సమానులేనని, వర్గం, కులం, మతాలు భేదం లేకుండా పారదర్శకంగా పాలన అందజేస్తామని, పెన్షన్, ఇతరత్రా వచ్చే వారు దరఖాస్తులో నింపే అవసరం లేదన్నారు.ప్రతి ఒక కుటుంబం వేర్వేరుగా దరఖాస్తులను అందజేయాలని, పేదలకు, నిరుపేదలకు, కాంగ్రెస్ పార్టీకి అవినాభావ సంబంధం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిని దీవించారన్నారు. విభజించి పాలించడం కాంగ్రెస్ పార్టీ లక్ష్యం కాదన్నారు. ప్రతి వ్యక్తికి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమన్నారు. గతంలో దళిత బంధు, బీసి బందు, మైనార్టీ బందులో కొందరు నాయకులు లాబ్దిదారుల నుండి డబ్బులు తీసుకున్నట్లు పలువురు ఫిర్యాదులు చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని బంధులను రద్దు చేసిందని, డబ్బులు ఇచ్చిన వారు వారి వద్ద నుండి వసూల్ చేసుకోవాలని సూచించారు. ఎవరైన బెదిరించిన బెదిరి పోవ ద్దని, గతంలో లాగా ఈసారి పాలన ఉండదని, ఇది ప్రజా ప్రభుత్వం అధికారంలో ఉందని బయపడాల్సిన అవసరం లేదన్నారు.

గ్రామాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సర్పంచులు కుంట మోహన్‌రెడ్డి, శివారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, అమృతపూర్ గంగాధర్, పోలసాని శ్రీనివాస్, ఉప సర్పంచ్ బైరయ్య, మాజీ ఎంపీటీసీ డాక్టర్ శ్రీనివాస్,చింతల కిషన్, సంతోష్‌రెడ్డి, కంచెట్టి గంగాధర్, డాక్టర్ శాదుల్లా, సుధాకర్, ఎల్ఐసి గంగాధర్, జమీల్ పాషా, చంద్ పాషా, మల్లేష్ రెడ్డి, మంగళ్ స్వామి, పోతురాజు మల్లయ్య ,గోవర్ధన్,నర్సయ్య, కిషన్, చిన్న గంగారం,దోమల రాజన్న, మర్రి జగన్, టిఎన్ భూమేష్, భుమేష్, పిడి చందర్ నాయక్, ఎంపిడివో రాములు నాయక్,ఎతఈ కిషన్, సొసైటి చైర్మన్ తరచంద్ నాయక్, డిసిసిబి డైరెక్టర్ కోరట్‌పల్లి అనంద్, శ్యాంసన్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

మోపాల్ : మోపాల్ మండలంలోని ముదక్‌పల్లి గ్రామంలో ప్రజాపాలనను రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి ప్రారంభించారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు మంచి రోజులు వచ్చాయని ప్రభుత్వం ఏర్పాటు అయిన కొద్ది రోజులకే ఆరు గ్యారెంటీల అమలుకు కృషి చేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యాదగిరి, మండల అధ్యక్షుడు సాయి రెడ్డి, మండల స్పెషల్ ఆఫీసర్ సంజీవ్ ,ఎంపీడీవో లింగం నాయక్, మండల తాసిల్దార్ ఖాజాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

గల్ఫ్‌లో కార్మికుడు మృతి

- పనిచేస్తుండగా స్టాండ్ విరగడంతో ప్రమాదం

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఉన్న ఊర్లో ఉపాధి లేక.. బతుకు వేటలో ఉపాధి బాట పట్టిన వలస జీవుల బతుకులు ఆగమ్యగో చరంగా మారుతున్నాయి. పని ప్రదేశంలో కనీస సేఫ్టీ పరికరాలు లేక.. పనిచేస్తూ ప్రమాదాలకు గురవుతూ ప్రమాదాల బారిన పడి మృతిచెందుతున్నారు. తాజాగా నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లి మండలం దూస్గాం గ్రామానికి చెందిన సురుకుట్ల ప్రవీణ్‌కుమార్ (30) సౌదీ అరేబియాలో మంగళవారం ప్రమాదవశాత్తు పని ప్రదేశంలో మృతిచెందాడు.


ప్రమాదానికి కారణమైన స్టాండ్

వివరాలు మెయిన్‌లో..

రోడ్డు ప్రమాదంలో అయ్యప్ప మాలధారి మృతి

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ మండల కేంద్రంలోని ఆటో-లారీ ఢీకొన్న ప్రమాదంలో అయ్యప్ప మాలధారి మృతి మరొకర పరిస్థితి విషమంగా ఉంది. మరో నలుగురు మాలధా రులకు స్వల్ప గాయాలు అయ్యాయి. ఈ ఘటన నిజాంసాగర్‌లో బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగారెడ్డి జిల్లా కల్హేరు మండలం మదనపల్లి గ్రామానికి చెందిన ఆరుగురు అయ్యప్ప మాలధారణ స్వాములు అయ్యప్ప పూజ కార్యక్రమంలో భాగంగా బిక్షకు ఎల్లారెడ్డి మండలం మల్కాపూర్ గ్రామానికి ఆటోలో వెళ్లారు. తిరిగి వస్తుండగా నిజాంసాగర్ దగ్గరకు రాగానే ఆటో ముందున్న వాహనాన్ని ఓవర్టేక్ చేయబోయి పక్కనుండి వెళ్తున్న లారీని బలంగా ఢీకొట్టడంతో ఆటో బోల్తా పడి అందులో ప్రయాణిస్తున్న కాశయ్య అనే వ్యక్తిపై పడింది. దీంతో కాశయ్య(58) అనే స్వామి అక్కడికక్కడే మృతి చెందాడు. విట్టల్ స్వామికి తీవ్ర గాయాలు కాగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్ ఆసుపత్రికి తరలించారు. మిగతా నలుగురు స్వాములను ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్స అందజేస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనా స్థలాన్ని పరిశీలించారు. కేసు దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.


నుజ్జునుజ్జయిన ఆటో.. గాయపడ్డ స్వామి

నెరవేరిన కల

- ప్రారంభానికి సిద్ధంగా గోపాల్‌పేట్ జీపీ భవనం
- రూ.20 లక్షలతో నిర్మాణం పూర్తి


నిర్మాణం పూర్తి చేసుకున్న గోపాల్‌పేట్ గ్రామపంచాయతీ భవనం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

సొంత గ్రామపంచాయతీ భవనం ఉండాలనే గోపాల్‌పేట్ వాసుల కల నెరవేరింది. రూ.20 లక్షలతో జీపీ భవనం నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధంగా ఉంది. వివరాల్లోకి వెళ్తే.. మండలాలు, గ్రామాల పునర్విభజనలో భాగంగా ఉమ్మడి గ్రామపంచాయతీగా ఉన్న నాగిరెడ్డిపేట్‌లోని గోపాల్‌పేట్ 2018లో ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడింది. ఆ సమయంలో జీపీకి భవనం లేకపోవడంతో అప్పట్లో పాత అంగన్‌వాడీ సెంటర్‌లో జీపీని తాత్కాలికంగా ఏర్పాటు చేశారు. ఆ తర్వాత 07.10.2023 సంవత్సరంలో రూ.20 లక్షల నిధులతో సొంత గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి పనులు ప్రారంభించారు. సంవత్సర కాలంలోనే నిర్మాణాన్ని పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమైంది.

నాగిరెడ్డిపేట్ మండలంలోని గోపాల్‌పేట్ గ్రామపంచాయతీ హెడ్ క్వార్టర్ ఉండడంతో దీనికి ప్రత్యేక గుర్తింపు ఉంది. 24 గ్రామపంచాయతీలకు సంబంధించి ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు హెడ్ క్వార్టర్‌కే వస్తుంటారు. గోపాల్‌పేట్ హెడ్ క్వార్టర్ కావడంతో గ్రామపంచాయతీ సొంత భవనం కచ్చితంగా కావాలనే ఉద్దేశంతో ప్రస్తుత సర్పంచ్ వంజరి సునీత ఎల్లారెడ్డి ఎమ్మెల్యేతో భవన నిర్మాణానికి సంబంధించి నిధులు మంజూరు చేయించుకున్నారు. గ్రామంలో 1900 మంది జనాభాతో నూతనంగా ఏర్పడింది.. నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీ లో ప్రకృతి వనం, వైకుంఠధామం, కంపోస్ట్ షెడ్డు, డంపింగ్ యార్డ్ కోతుల ఆహార శాల, అవెన్యూ ప్లాంటేషన్‌తో పాటు గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణాలు చేపట్టి అభివృద్ధిలో ముందుకు కొనసాగుతుంది. పాత అంగన్‌వాడీ సెంటర్‌లో కొనసాగే గ్రామపంచాయతీ పాలన నూతనంగా ఏర్పాటు చేసుకున్న గ్రామపంచాయతీ భవనంలోకి రానున్నది. పనులన్నీ పూర్తి కావడంతో ప్రారంభంగానికి సిద్ధంగా ఉంది.

సంతోషంగా ఉంది..

సర్పంచ్ వంజరి సునీత



నూతనంగా ఏర్పాటైన గోపాల్‌పేట్ గ్రామానికి కొత్త గ్రామపంచాయతీ భవనం పనులని పూర్తి చేసుకొని ప్రారంభోత్సవానికి సిద్ధం కావడం చాలా సంతోషంగా ఉంది. 20 లక్షల రూపాయలతో పనులు చేపట్టాం. త్వరలో ప్రారంభించుకుంటాం.

పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

- టీయూఎస్‌యూటీఎఫ్ డిమాండ్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ/భీంగల్

ఎయిడెడ్, సమగ్ర శిక్ష, కేజీబీవీ, యు.ఆర్.ఎస్., ఆశ్రమ పాఠశాలలు, మైనార్టీ గురుకుల అవుట్సోర్సింగ్ ఉపాధ్యాయులకు నేటి వరకు వేతనాలు చెల్లించకపోవడం శోచనీయమని, వెంటనే పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యుటిఎఫ్) నిజామాబాద్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు డి.సత్యానంద్, ఓ.రమేష్, జిల్లా కార్యదర్శి మల్క జనార్ధన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రెండు నెలలుగా వేతనాలు లేక ఉపాధ్యాయులు అనేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, కుటుంబ పోషణ చాలా ఇబ్బందికరంగా మారిందని పేర్కొన్నారు. ప్రతినెల 5 లోపు వేతనాలు విడుదల చేయాలని సంఘం టిఎస్ యూటీఫ్ రాష్ట్ర బాధ్యులు ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు ప్రాతినిధ్యం చేసినప్పటికీ ఇంతవరకు వేతనాలు విడుదల కాకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. తక్కువ వేతనాలతో శ్రమ దోపిడీకి గురవుతున్న పరిస్థితి రాష్ట్ర విద్యారంగంలో కనిపిస్తోందన్నారు. ఇప్పటికైనా వెంటనే వేతనాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఆస్పత్రి స్థలం కబ్జాపై కలెక్టర్‌కు ఫిర్యాదు

నవతెలంగాణ-నవీపేట్

మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వాసుపత్రి స్థలం కబ్జాలు కాకుండా కాపాడేందుకు సహకరించాలని ఎంపీపీ సంగెం శ్రీనివాస్ బుధవారం కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రి స్థలం కబ్జాకు గురవుతుందని ఆసుపత్రి సిబ్బంది పలుమార్లు తన దృష్టికి తీసుకురావడంతో ఎంపీపీ సంగెం శ్రీనివాస్ ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుని కలిసి సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. కబ్జాల నుండి కాపాడేందుకు కంచే వేయాలని కోరినట్టు ఎంపీపీ తెలిపారు. తన వినతిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకోనున్నట్టు తెలిపారని వెల్లడించారు.

సింగిల్‌విండో చైర్మన్‌పై అవిశ్వాస నోటీస్


నోటీస్ అందజేస్తున్న సొసైటీ డైరెక్టర్‌లు

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్‌పల్లి సింగిల్ విండో చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డిపై విండో డైరెక్టర్లు అవిశ్వాసం ప్రకటించారు. ఈ మేరకు చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి పై అవిశ్వాస తీర్మానం నోటీసును బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా సహకార అధికారి సింహాచలంకు అందజేశారు. సంఘ కార్యవర్గంలో చైర్మన్ కుంట ప్రతాప్ రెడ్డి విశ్వాసం కోల్పోయినందున అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టేటకు ఏడుగురు డైరెక్టర్లను నిర్ణయించుకున్నట్లు నోటీసులో పేర్కొన్నారు. విశ్వాస తీర్మానం పరిశీలించేందుకు సంఘ కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేయాలని జిల్లా సహాయ అధికారిని కోరారు. అవిశ్వాసం నోటీస్ అందించిన వారిలో డైరెక్టర్లు నేల బుచ్చన్న, బాశెట్టి గంగాధర్, ఎలాల శంకర్ రెడ్డి, గడ్డం శ్రీధర్, ఏశాల ముత్తన్న, ఏనుగు రాజేశ్వర్, కొమ్ముల రాజేందర్, తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
2
నిజామాబాద్
గురువారం | జనవరి 04, 2024 | www.navatelangana.com

అదనపు గదుల నిర్మాణానికి 40వేలు విరాళం

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


విరాళం అందజేస్తున్న పలువురు

మండల కేంద్రంలోని హైస్కూల్లో నిర్మిస్తున్న 20 అదనపు గదుల నిర్మాణానికి పలువురు రూ.40 వేలకుపైగా విరాళం బుధవారం అందించారు. జక్రాన్‌పల్లి గ్రామంలో ఉన్న హైస్కూల్ డెవలప్మెంట్ కమిటీకి మండల కో ఆప్షన్ సభ్యులు బుల్లెట్ అక్బర్ ఖాన్ రూ. 5,016, సర్పంచ్ జక్కం చంద్రకళ బాలకిషన్ రూ.20,116, ముదిరాజ్ చిన్న సంఘం రూ.5వేలు, నాయి బ్రాహ్మణ సంఘం రూ.5,016, కాశిరెడ్డి సురేష్, 5వేలు విరళంగా అందించారు. కార్యక్రమంలో పైపుల రాజారెడ్డి, జక్కం చంద్రకళ బాలకిషన్, మండల కో ఆప్షన్ సభ్యులు బుల్లెట్ అక్బర్ ఖాన్, ఎంపీటీసీ రూపాల గంగారెడ్డి .వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని విద్యావనరుల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2024 క్యాలెండర్, డైరీని మండల విద్య శాఖాధికారి ఆంధ్రయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంధ్రయ్య మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను బోధించాలన్నారు. క్యాలెండర్ మీద జాతీయ నాయకుల ఫోటోలు, క్యాలెండర్, డైరీపై రామ్ మందిరం ముఖచిత్రం బాగుందని తెలిపారు. కార్యక్రమంలో తపస్ మండల అధ్యక్షులు కిషన్, ప్రధాన కార్యదర్శి రమేష్, బషీరాబాద్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గంగాధర్, హాస కొత్తూర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం డిఎల్ ఎన్ చారి, ఉప్లూర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజన్న, కొనసముందర్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాం ప్రసాద్, తపస్ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

5న ఉద్యోగ మేళా

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లాలోని నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలో ఉద్యోగాల కోసం ఈ నెల 05న ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి సిరిమల్ల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఉద్యోగమేళాకు వరుణ్ మోటార్ నియామకాలు Executive/Relationship Manager/Service Advisor/Front Office ఉద్యోగాలు ఉన్నాయని తెలిపారు. విద్యార్హత Degree, Driving licence/Diploma B.tech mechanical engineering (Salary:15000/- to 25000, Incentive, PF, ESI) వయోపరిమితి 18 ఏండ్ల నుండి 30 వరకు ఉండాలని, ఆసక్తి గల నిరుద్యోగులు జిల్లా ఉపాధి కార్యాలయం నిజామాబాద్‌లో ఉద్యోగమేళాలో పాల్గొనాలని, మరింత సమాచారం కోసం 9581768413, 9948748428, 99487 48428, 9959456793, ఫోన్ ద్వారా సంప్రదించాలని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 5న జిల్లాఉపాధి కార్యాలయం శివాజీ నగర్ నందు బయో డేటా, ఆధార్ కార్డు, పాసుపోర్టు సైజు ఫోటోను సర్టిఫికెట్స్ తీసుకోనిరావాలని తెలిపారు.

ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు

- విధులకు గైర్హాజర్ అవుతున్నందుకే..

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

ఎలాంటి అనుమతి లేకుండా అనధికారికంగా విధులకు గైర్హాజరు అవుతున్న ఉపాధ్యాయుడికి ఫైనల్ షోకాజ్ నోటీస్ జారీ చేస్తూ జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్‌వి. దుర్గాప్రసాద్ బుధవారం ఉత్తర్వులు వెలువరించారు. ధర్పల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే అబ్దుల్ ఖయ్యూం అనే ఉపాధ్యాయుడికి షోకాజ్ నోటీసు జారీ అయ్యింది. సదరు ఉపాధ్యాయుడు గత 2022 జూలై 1నుండి విధులకు అనధికారికంగా గైర్హాజర్ అవుతున్నారని డిఈఓ తెలిపారు. ఇప్పటికే పలుమార్లు నోటీసులు పంపినప్పటికీ ఎలాంటి వివరణ ఇవ్వలేదన్నారు. దీంతో సదరు ఉపాధ్యాయుడు అబ్దుల్ ఖయ్యూమ్‌ను ఎందుకు విధుల నుండి ఎందుకు తొలగించకూడదో వివరణ ఇవ్వాలని కోరుతూ తుది షోకాజు నోటీసు జారీ చేశామన్నారు. ఈ నోటీసు అందిన వారం రోజుల్లో వివరణ ఇవ్వని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని డీఈఓ తెలిపారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు నిజామాబాద్ విద్యార్థుల ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

నిజామాబాద్ జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డీఎస్‌ఏ క్రీడా మైదానంలో అండర్-20 బాల బాలికల జిల్లా స్థాయి కబడ్డీ ఎంపిక పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు నిజామాబాద్ జిల్లా నుంచి తెలంగాణ గిరిజన సంక్షేమ కళాశాల (బాలికల) ఇందల్ వాయి కళాశాల నుండి ఆరుగురు విద్యార్థినిలు రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించారు. జనవరి 11 నుండి 14 వరకు సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో జరగబోయే 70వ రాష్ట్రస్థాయి కబడ్డీ సీనియర్స్ బాలికల ఛాంపియన్స్‌కు పంపనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ శ్రీలత , పిఈటి సరిత, పిడి శృతి తెలిపారు. తోటి ఉపాధ్యాయ బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ధర్మారం (బి) విద్యార్థినుల ఎంపిక

నవతెలంగాణ-డిచ్‌పల్లి

స్కూల్ గేమ్స్ అండర్-19 హ్యాండ్ బాల్ పోటీలకు డిచ్ పల్లి మండలంలోని ధర్మారం (బి) సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థినులు డి.నవనీత, బి. వర్ష ఎంపికైనట్లు పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ సంగీత బుధవారం తెలిపారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభను కనబరిచినందున హర్యానాలో నిర్వహించే జాతీయ స్థాయి హ్యాండ్ బాల్ పోటీల్లో వీరు పాల్గొంటారని వివరించారు. క్రీడ పోటీలకు ఎంపిక కావడం పట్ల నిజామాబాద్ జిల్లా సోషల్ వెల్ఫేర్ స్పోర్ట్స్ కోఆర్డినేటర్ నీరజారెడ్డి, పిఈటీ ఒసా, జోష్ణ, హౌస్ టీచర్ నుర్నిష అభినందించారు.

జాతీయ బెస్ బాల్ పోటీలలో కొమిరె విష్ణు

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ఈనెల 2 నుండి 5 వరకు చత్తీస్‌ఘడ్ రాష్ట్రం బిలాస్‌పూర్‌లో జరుగుతున్న జాతీయ స్కూల్ గేమ్స్ బేస్ బాల్ అండర్-17 పోటీల్లో డిచ్‌పల్లి మండలంలోని మిట్టపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడాకారుడు కొమిరె విష్ణు పాల్గొంటున్నట్లు ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు విష్ణును, ప్రధానోపాధ్యాయులు సుశీల్ కుమార్, వ్యాయామ ఉపాధ్యాయులు మర్కంటి గంగా మోహన్, డిచ్‌పల్లి మాజీ ఎంపీపీ కంచెట్టి గంగాధర్, సర్పంచ్ తేలు గణేష్, తంగేళ్ల కిషన్, ఎంపీటీసీ బాలగంగాధర్, ఎస్ఎంసి చైర్మన్ మాస్పెద్ది శ్రీనివాస్, గ్రామ పెద్దలు ఒడ్డం నర్సయ్య, మాస్ పెద్ది రాజన్న, గంగరత్నం, గోపు వెంకన్న, గోపు రాజేశ్వర్ మాసిపెద్ది రవి, ఉపాధ్యాయులు రాజశేఖర్, రాఘవేందర్, పోశెట్టి, బాల్ రాజ్, నిరంజన్, శ్రీధరచారి అభినందించారు.

విద్యార్థులకు నోటుబుక్స్ వితరణ

నవతెలంగాణ-ఆర్మూర్

మండలంలోని గోవింద్ పెట్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను బుధవారం నిర్వహించినారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాల మాడవేడి పద్మావతి సహ ఉపాధ్యాయినిలు బావాయి, నౌషీన్ సహీద్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్సిల్స్, స్లేట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

11వ వార్షికోత్సవం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలోని శ్రీ శివసాయి మందిర 11వ వార్షికోత్సవం పురస్కరించుకుని ఈ నెల 4 నుండి 11 వరకు 'సాయి పారాయణం' 108 భక్తుల మధ్య ఘనంగా నిర్వహించడం జరుగుతుందని సాయి సేవా సమితి సభ్యులు నునుగొండ అంజయ్య, దయానంద్ తెలిపారు. మండలం నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని వార్షికోత్సవం విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సాయి సేవా సమితి సభ్యులు నార్ల రాజు, కొమ్ముల సాయిరెడ్డి, పృథ్వీవల్లబ్, ఆలయ అర్చకులు సోంనాథ్ చార్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపో మేనేజర్‌గా బి. ఆంజనేయులు

నవతెలంగాణ-ఆర్మూర్



పట్టణ టిఎస్ఆర్‌టిసి డిపో మేనేజర్‌గా బి.ఆంజనేయులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన శ్రీనివాస్ పదవి విరమణ చేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ నవ తెలంగాణతో మాట్లాడుతూ ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

గ్రామీణుల ముంగిట్లోకి కేంద్ర పథకాలు

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ



వంద శాతం లబ్దిదారులు కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు వినియోగించుకోవాలని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్ తెలిపారు. బుధవారం నిజామాబాద్ పట్టణంలోని ధర్నా చౌక్ వద్ద వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బి.ధర్మ నాయక్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వంద శాతం లబ్దిదారులకు అందించాలనే లక్ష్యంతో వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందన్నారు. అర్హులై సంక్షేమ పథకాలు లబ్ది పొందని వారు ఉండకూడదనేది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని అన్నారు. క్యాలెండర్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను సెల్ ఫోన్ ద్వారా స్కానింగ్ చేస్తే కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ తెలిసిపోతాయని, ఆ సదుపాయాన్ని ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు.

గ్రామీణ ప్రజల ముంగిట్లోకి కేంద్ర పథకాలు...

వివిధ వర్గాల అభ్యున్నతి కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రజల ముంగిట్లోకి తేవడం జరిగిందని వికసిత్ భారత్ సంకల్పయాత్ర జిల్లా నోడల్ అధికారి మరియు ఎల్ డిఎం యు.నాగ శ్రీనివాసరావ్ అన్నారు. పథకాల ద్వారా ప్రయోజనం పొందిన వారితో సభలో వారి అనుభవాలను, అనుభూతులను స్వయంగా వివరింపజేశారు. అర్హులకు పథకాల ప్రయోజనాలు అందుతాయని, అందుకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చని సూచించారు. సంకల్ప యాత్ర ద్వారా వచ్చిన అధికారులకు నేరుగా దరఖాస్తులు సమర్పించాలని సూచించారు. అనంతరం ముద్ర, పీఎం సహాయనిధి రుణాలకు సంబంధించి శాంక్షన్ లెటర్లను లబ్ధిదారులకు అందజేశారు. అంతకుముందు స్థానికులతో వికసిత్ భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించారు. సంక్షేమ పథకాలకు సంబంధించిన వివరాలతో కూడిన కరపత్రాలు, గోడప్రతులు, క్యాలెండర్లను ఆవిష్కరించి, ప్రజలకు పంపిణీ చేశారు. ఉచిత ఆరోగ్య శిబిరాలను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించారు. కార్యక్రమంలో ఎన్‌వైకె డిస్ట్రిక్ కోఆర్డినేటర్ శైలి బెల్లాల్, బిజెపి జిల్లా అధ్యక్షులు బసవ లక్ష్మీ నరసయ్య, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ అరవింద్ కుమార్ రవి, బిజెపి డిప్యూటీ ఫోర్ లీడర్ ఎస్ రాజు, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు, పాల్గొన్నారు.

అవినీతి, అవకతవకలపై విచారణ చేపట్టండి

- మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన సునీల్‌రెడ్డి

నవతెలంగాణ-భీంగల్/బాల్కొండ


సీతక్కతో మాట్లాడుతున్న సునీల్‌రెడ్డి

ఉత్తర తెలంగాణ ప్రాంతంలో గల్ఫ్ కార్మికులు ఎక్కువని, గత ప్రభుత్వంలో రేషన్ కార్డులో వారి పేర్లను తొలగించడం వల్ల ప్రభుత్వ పథకాలకు దూరమై తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, రేషన్ కార్డులో వారి పేర్లను చేర్చాలని తెలిపారు. బాల్కొండ నియోజకవర్గంలోని సమస్యలను ప్రస్తావిస్తూ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ముత్యాల సునీల్ రెడ్డి మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి, సీతక్క దృష్టికి తీసుకెళ్లారు. బుధవారం మంత్రులను కలిశారు. ఎన్నికలకు ముందు రాజకీయ లబ్ది పొందేందుకు గ్రామాల్లో నాణ్యతలేని రోడ్లు వేసి రాజకీయ లబ్ధి పొందేందుకు ప్రజలను మోసం చేస్తూ ప్రభుత్వ ఖజానాని దుర్వినియోగం చేసి కోట్లు దండుకున్న నాయకులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క దృష్టికి తీసుకెళ్లారు అలాగే ఉపాధి నిమిత్తం గల్ఫ్ కు వెళ్ళిన వారు పేర్లు రేషన్ కార్డులో చేర్చి నియోజకవర్గంలోని సమస్యలను పరిష్కరించాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కోరారు. స్పందించిన మంత్రులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని సునీల్ రెడ్డికి హామీ ఇచ్చినట్లు మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు.



విద్యార్థులను అభినందిస్తున్న పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్

సత్యశోధక్ విద్యార్థులకు సత్కారం

నవతెలంగాణ-సిరికొండ

నిజామాబాద్ కమిషనరేట్ కార్యాలయంలో బుధవారం వివిధ జాతీయ, రాష్ట్ర స్థాయి క్రీడల్లో స్కౌట్స్, గైడ్స్‌లో ప్రతిభ కనబరిచిన సత్యశోధక్ విద్యార్థులను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ యస్.కల్మేశ్వర్ సత్కరించారు. జాతీయ స్థాయి సాఫ్ట్‌బాల్‌లో బి. వర్షిత్, బేస్‌బాల్‌లో పి. హేమంత్, రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్‌లో యస్.తనుజ్, యస్. సిద్ధార్థ, పి. వర్షిత్, బేస్ బాల్‌లో ఎ.రిత్విక్, కె.రోహిత్‌తో పాటు స్కౌట్స్, గైడ్స్ పరేడ్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రత్యేక జ్ఞాపికలను, ప్రశంస పత్రాలను అందించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ యస్.కల్మేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్నప్పటినుండి క్రమశిక్షణ, సేవాభావం అలవరుచుకొని చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, నిరంతర సాధన లక్ష్యాన్ని సాధించేందుకు తోడ్పడుతుందని అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, ఉపాధ్యాయులు సంతోష్, శేఖర్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడారంగంలోను రాణించాలి

- సర్పంచ్ ఏనుగు పద్మా రాజేశ్వర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి



కిట్లను అందజేస్తున్న సర్పంచ్

విద్యార్థులు విద్యతోపాటు క్రీడారంగంలోనూ నిష్ణాతులు కావాలని సర్పంచ్ ఏనుగు పద్మ రాజేశ్వర్ అన్నారు. మండలంలోని హాస కొత్తూర్ లో బుధవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో క్రీడా కిట్లను సర్పంచ్, అతిథులు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ పద్మా రాజేశ్వర్ మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడారంగ అభివృద్ధి పథకంలో భాగంగా గ్రామంలోని యువకులకు, పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం క్రీడా పరికరాలను మంజూరు చేసినట్లు తెలిపారు. విద్యారంగంలో ఉన్నత ఫలితాలు సాధిస్తూనే క్రీడారంగంలోనూ రాటు దేలాలని, యువత క్రీడల్లో రాణించడం ద్వారా ప్రభుత్వ ఉద్యోగాలను సాధించవచ్చని పేర్కొన్నారు. శారీరక దారుఢ్యం కోసం కూడ వ్యాయామ పరికరాలను అందజేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఏనుగు రాజేశ్వర్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు రమేష్, శ్రీనివాస్, నవీన్, మహేందర్‌గౌడ్, ప్రధానోపాధ్యా యులు లక్ష్మీనారాయణ చారి, కృష్ణ కుమార్, పంచాయతీ కార్యదర్శి నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



భావి తరాలకు అందించడమే పాఠశాల ఉద్దేశం

- ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

భారత సంస్కృతి విలువలను భావితరాలకు అందించడమే ఆల్ఫోర్స్ పాఠశాలల ముఖ్య ఉద్దేశమని పాఠశాలల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆల్ ఫోర్స్ లిటిల్ నేషనల్ పాఠశాలలో బుధవారం నూతన సంవత్సర వేడుకలతోపాటు సావిత్రి జ్యోతిబా పూలే జయంతి, సంక్రాంతి సంబరాల ను సైతం సంబురంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ.. చదువుతోపాటు భారత దేశ సంస్కృతి పట్ల అవగాహన ఉండాలని, కులమతాలకు అతీతంగా ప్రతి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి చందన, విపి సోనీ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.


దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ యాదిరెడ్డి

ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ యాదిరెడ్డి

నవతెలంగాణ-సిరికొండ

ప్రజా పాలనలో భాగంగా ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని అదనపు కలెక్టర్ యాదిరెడ్డి అన్నారు. సిరికొండ మండలంలోని చిమన్ పల్లి, తాట్ పల్లి, తూంపల్లి, కొండాపూర్ గ్రామాల్లో పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వీకరించిన దరఖాస్తులను నిశితంగా పరిశీలించి పారదర్శకంగా చూడాలని అన్నారు. జిల్లాలో నిన్నటి వరకు మూడు లక్షల 12 వేల దరఖాస్తులు రాగా 50 వేల జనరల్ కౌంటర్ కు దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. దరఖాస్తులను పదిలంగా భద్రపరిచి సాఫ్ట్వేర్ వచ్చిన తర్వాత ఆన్లైన్లో దరఖాస్తులను పొందుపరుస్తామని అన్నారు. ఇంకా మూడు రోజులు సమయం ఉండడం వల్ల ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో రాజేంద్రకుమార్, డి టి డి ఓ నాగోరావ్, ఎమ్మార్వో రవీందర్, ఎంపీడీవో లక్ష్మీప్రసాద్, ఏవో వెంకటేష్, ఏఓ శ్రీకాంత్ మండల అధికారులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

- ఏఐపీకేఎస్ జిల్లా అధ్యక్షులు సారా సురేష్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

సాగులో ఉన్న ప్రతి ఒక్కరికీ పోడు భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపీకేఎస్) నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సారా సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని అమీర్ నగర్ గ్రామంలో ఏఐపీకేఎస్ గ్రామ జనరల్ బాడీ సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సార్లు పోడు సాగు చేసుకుంటున్న గిరిజన, గిరిజ ననేతలకు 2006 అడవి చట్టం పరిధిలో కబ్జాలో ఉన్న ప్రతి ఒక్కరికి పట్టాలిస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని విమర్శించారు. గిరిజనులకు నామ మా త్రంగా పట్టాలిచ్చి చేతులు దులుపుకున్నా ర న్నారు. పేదలు మూడు తరాలుగా సాగు చేసు కుంటున్నప్పటికీ అటవీ అధికారులు ఇబ్బందు లకు గురిచేయడం, తప్పుడు కేసులు నమోదు చే యడం సరికాదన్నారు. తప్పుడు కేసులను నూత న ప్రభుత్వం రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా కమ్మర్‌పల్లి మండల కార్యదర్శి బి.అశోక్, పలువురు పోడు భూముల సాగుదారులు,పాల్గొన్నారు.


అన్నదానం నిర్వహిస్తున్న దృశ్యం

అతివాదంతో విప్లవోద్యమాలకు తీరని నష్టం

నవతెలంగాణ-సిరికొండ


మాట్లాడుతున్న నాయకులు

అతివాదంతో విప్లవోద్యమాలకు తీరని నష్టమని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు రామకృష్ణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గల పార్టీ కార్యాలయంలో పిట్ల. ఎల్లన్న చిత్రపటానికి పూల వేసి నివాళ్లు అర్పించారు. ప్రజాపంథా సిరికొండ మండల కార్యదర్శి రమేష్ అధ్యక్షతన జరిగిన సభలో రామకృష్ణ మాట్లాడుతూ.. పిట్ల.ఎల్లన్నను అతివాదం మూర్ఖులు పీపుల్స్‌వార్ అయిన మావోయిస్టులు అతికిరాతకంగా కాల్చిచంపారని, చంపడం వల్ల విప్లవోద్యమాలకు తీరని నష్టం అని అన్నారు. టెర్రరిస్ట్ లైన్‌లో ప్రపంచంలో ఎక్కడ విప్లవాలు విజయవంతం కాలేవని అన్నారు.

పిట్ల.రామకృష్ణ మాట్లాడుతూ.. ప్రజలే చరిత్ర నిర్మాతలని, ప్రజలు లేని విప్లవాలు ఎన్నడు గెలవలేదని అన్నారు. మావోయిస్టులు నేల విడిచి సాము చేస్తున్నారని టెర్రరిస్టు పంథాను ఆచరిస్తూ విప్లవోద్యమాలకు తీవ్రమైన నష్టం చేస్తున్నారన్నారు. నేటి పరిస్థితులకు అనుగుణంగా ప్రజా పంథాలు విప్లవ ఉద్యమాల నిర్మించడమే పిట్ల.ఎల్లన్నకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో ఏఐపీకేఎస్ జిల్లా కార్యదర్శి బాబన్న, పార్టీ సంఘాల నాయకులు, రమేష్, అశోక్, బాలయ్య, రాజేశ్వర్, అశోక్, లక్ష్మణ్, సూర్యప్రకాష్, సాయరెడ్డి, గంగారెడ్డి, కిషోర్, నాగయ్య, పుష్పలత, బట్టు, సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

నిర్విరామ సేవలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాం

- రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి

నవతెలంగాణ-ఆర్మూర్

సేవ కార్యక్రమాలతో పాటు నిర్విరామ సేవలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి అన్నారు. పట్టణ పరిధిలోని మామిడిపల్లి తపస్విలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.రోటరీ క్లబ్ ఆఫ్ ఆర్మూర్ ఆధ్వర్యంలో తపస్వి ఆశ్రమంలోని విద్యార్థులకు రోటరీ అధ్యక్షునిగా పనిచేసిన నాటినుండి పలు సేవా కార్యక్రమాలు చేస్తున్నట్టు తెలిపారు. అనంతరం అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తమ వంతు సేవలు విద్యార్థులకు, ఆశ్రమానికి ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. వారికి పండ్లు అందజేశారు. కార్యక్రమంలో రోటరీ అధ్యక్షుడు పట్వారి గోపికృష్ణ, కార్యదర్శి పట్వారీ తులసి, సభ్యులు శశిధర్, ఆశ్రమ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
కామారెడ్డి
3
గురువారం | జనవరి 04, 2024 | www.navatelangana.com

అయోధ్య రామమందిరంలో విగ్రహ ప్రతిష్టాపనకు సోమయప్పకు ఆహ్వానం



నవతెలంగాణ-బిచ్కుంద

అయోధ్యలో నూతనంగా నిర్మాణం పూర్తి చేసుకున్న రామ మందిరంలో శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి బిచ్కుంద మండల కేంద్రంలోని బండయప్పా మఠం సంస్థాన్ పీఠాధిపతులు శ్రీ సోమయప్పా స్వామికి ఆహ్వానం వచ్చింది. ప్రజలకు ఉపయోగపడే ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించిన సోమయప్పా స్వామికి అయోధ్యలోని రామ మందిరంలో విగ్రహ ప్రతిష్టాపనకు తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక వ్యక్తులతో పాటు ఆహ్వానం రావడం పట్ల బిచ్కుంద మండల ప్రజలు, జుక్కల్ నియోజకవర్గం ప్రజలు, జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

ప్రత్యేక అవసరాలు గల పిల్లలను బడిలో చేర్పించిన అధికారులు



పిల్లలను బడిలో చేర్పించిన అధికారులు

నవతెలంగాణ-నిజాంసాగర్

నిజాంసాగర్ ప్రాథమిక ఉన్నత పాఠశాల, సుల్తాన్‌నగర్‌లో క్లస్టర్ రిసోర్స్ పర్సన్ నర్సింలు ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయుడు భాస్కర్‌గౌడ్ సమక్షంలో బడి బయట పిల్లల సర్వేను బుధవారం చేపట్టారు. అందులో భాగంగా ప్రాథమిక పాఠశాల బంజేపల్లిలో ఒక ప్రత్యేక అవసరాలు గల పిల్లవాడిని గుర్తించి ఆ బాలుడిని పాఠశాలలో చేర్పించారు. అలాగే విద్యార్థికి తగిన కౌన్సెలింగ్ అందజేశారు. అలాగే విద్యార్థి బడికి క్రమం తప్పకుండా వచ్చేందుకు తల్లిదండ్రులకు కూడా తగు కౌన్సెలింగ్ ఇచ్చినట్టు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయ్ శ్రీ, ఐఈఆర్పి చిన్న సాయిలు తదితరులు పాల్గొన్నారు.

అధికారుల, సిబ్బంది పనితీరు భేష్

- జిల్లా అదనపు కలెక్టర్ చిత్రమిశ్ర

నవతెలంగాణ-ఎడపల్లి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పట్టణ ప్రాంతాలతో పాటు, గ్రామీణ ప్రాంతాలలో ప్రజాపాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంతో ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా అన్నారు. మండలంలోని కుర్నాపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కార్యక్రమాన్ని ఆమె సందర్శించి దరఖాస్తులు చేసుకున్న ప్రజల దరఖాస్తు ఫారాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అధికారులను ప్రతి దరఖాస్తును ఒకటికి రెండుసార్లు క్షుణంగా పరిశీలించాలని సూచించారు. కుర్నాపల్లి గ్రామపంచాయతీ ఆవరణంలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన ఐదు కేంద్రాలను ఆమె క్షుణంగా పరిశీలించారు. మండల అధికారుల, ఇతర శాఖల అధికారుల, సిబ్బంది పనితీరు బేష్‌గా ఉందని ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు దరఖాస్తులను స్వీకరించి ఎప్పటికప్పుడు సంబంధిత మండల ప్రత్యేక అధికారికి రోజువారీగా నివేదించాలని ఆమె అన్నారు. ఆర్జీలలో ఎలాంటి తప్పులు దొర్లకుండా దరఖాస్తులు చేసుకునే ప్రజలు ఒకటికి రెండుసార్లు దరఖాస్తు ఫారం నింపిన తర్వాత చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈనెల 6 సాయంత్రం ఐదు గంటల వరకు ప్రజా పాలన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. జిల్లాలో చాలామంది ఇంకా దరఖాస్తులు చేసుకోని వారు ఉన్నారని అలాంటివారు సైతం తప్పకుండా ప్రజా పాలనలో ఆరు గ్యారెంటీ పథకాలకు దరఖాస్తులను తప్పకుండా చేసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అలాగే పూర్తిస్థాయిలో రేషన్ కార్డు లేని కుటుంబాలు తప్పకుండా కొత్త రేషన్ కార్డు కొరకు ప్రజాపాలనలో దరఖాస్తులను చేసుకోవచ్చని ఆమె గుర్తు చేశారు. మండల ప్రజా పరిషత్ అధికారి గోపాలకృష్ణ, ఎంపిఓ సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.




దరఖాస్తు ఫారాలను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ చిత్రమిశ్ర

ఎడపల్లి మండలంలో..

మండలంలోని 17 గ్రామ పంచాయతీలలో ప్రజాపాలన ఆర్జీలను అధికారులు స్వీకరించారు. ఎడపల్లి, తానాకలాన్, మంగళ్‌పాడ్, ధర్మారం, బాపునగర్, ఆయా గ్రామాలలో అధికారులు ఆర్జీలను స్వీకరిస్తున్నారు. గ్రామపంచాయతీ కార్యదర్శులు రామిరెడ్డి, స్వర్ణలత, పద్మావతి, గంగాధర్, రాజేష్, అంగన్వాడి ఉపాధ్యాయులు బండ కళ్యాణి, అనురాధ, కుమ్మరి పుష్ప, జంగం లత, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు నాగిరెడ్డిపేట్ మండలానికి ఎమ్మెల్యే రాక



నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

నాగిరెడ్డిపేట్ మండలంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ గురువారం పర్యటించనున్నట్లు కాంగ్రెస్ నాయకులు బుధవారం తెలిపారు. మండలంలోని మాసన్‌పల్లి, నాగిరెడ్డిపేట్, బెజుగాం చెరువు తండా గ్రామ పంచాయతీల పరిధిలో ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే మదన్మోహన్ పాల్గొననున్నారని తెలిపారు.

పోచారం నీటి విడుదల..

పోచారం ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేయడానికి ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ గురువారం మండలానికి రానున్నట్లు ఇరిగేషన్ డిఈఈ వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు.

దూపల్లిలో గ్రామ దేవతల ప్రతిష్టాపన



నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా గ్రామ కమిటీ ఆధ్వర్యంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపనను వేద పండితుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. గత మూడు రోజులుగా 14 మంది వేద పండితులు 24 గ్రామ దేవతలకు వేదమంత్రాలతో అభిషేకాలు నిర్వహించి కుంకుమార్చన, జలాభిషేకం, నిర్వహించి బుధవారం గ్రామంలోని గ్రామదేవతల ప్రతిమలను ప్రతిష్టాపన చేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ కమిటీ సభ్యులతోపాటు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం గ్రామస్తులు అందరికీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపన కోసం పలుగు గుట్ట స్వామి మంగిరాములు మహారాజ్ విచ్చేసి గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టాపన వేద పండితులతో కార్యక్రమాన్ని విజయవంతం చేయించారు.

గ్రామపంచాయతీ నిర్మాణం పనులు నాణ్యతతో ఉండాలి

- పంచాయతీరాజ్ ఏఈ సాయిలు

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని పలు గ్రామాలలో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనాలను కాంట్రాక్టర్లు నాణ్యతతో చేపట్టాలని పంచాయతీ రాజ్ ఏ.ఈ సాయిలు కాంట్రాక్టర్లకు సూచించారు. బుధవారం ఎరాజ్‌పల్లి గ్రామంలో ఉపాధిహామీ నిధులతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధన్ మండలంలో 14 గ్రామ పంచాయతీలకు నూతన జీపీ భవనాలు మంజూరి అయ్యాయని వాటిలో ఖాజాపూర్, ఫతేపూర్, రాంపూర్, అందాపూర్, బండారుపల్లి, సంగం తదితర గ్రామాలలో నూతన జిపి భవనాలు పూర్తి చేయడం జరిగిందని, మిగిలిన గ్రామాలలో పనులు జరుగుతున్నాయని తెలిపారు. ఎరాజ్‌పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనంతో పాటు భవనంపై 6లక్షల జడ్పీ నిధులతో విశాలమైన హాల్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట ఎంపీటీసీ వెంకటేష్ గుప్తా ఉన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఏఈ

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన స్వప్నలోక్ సభ్యులు

నవతెలంగాణ-కామారెడ్డి

స్వప్నలోక్ కాలనీలో మున్సిపల్‌కు చెందిన స్థలాన్ని ఓ సంఘానికి చెందిన సభ్యులు అక్రమంగా ఆక్రమించి భవన నిర్మాణాన్ని చేపడుతున్నారని స్వప్నలోక్ వాసులు మున్సిపల్ కమిషనర్‌కు బుధవారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ.. 'కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ రోడ్‌లో ఎస్పిఆర్ స్కూల్ సమీపంలో గల స్వప్నలోక్ కాలనీలో మున్సిపల్ ప్రాంతానికి చెందిన స్థలంలో ఒక సంఘం నాయకులు ఎవరికీ ఎలాంటి సమాచారం లేకుండా సంఘం భవన నిర్మాణం కొరకు నిర్మాణ పనులు చేపట్టారు. స్వప్నలోక్ కాలనీ వెంచర్ ఏర్పాటు చేసిన సమయంలో మున్సిపల్‌కు కొంత స్థలాన్ని కేటాయించారు. మున్సిపల్‌కు చెందిన స్థలంలో ఆగస్టు నెలలో కామారెడ్డి పట్టణ మున్సిపల్ కమిషనర్ దేవేందర్, మున్సిపల్ చైర్ పర్సన్ నిట్టు జాహ్నవి, వార్డు కౌన్సిలర్, ఎస్పిఆర్ యాజమాన్యం, కాలనీవాసులు కలిసి ఆ స్థలంలో హరితహారంలో భాగంగా మొక్కలు నాటారు. ప్రస్తుతం ఆ మొక్కలు పెరిగిన ప్రాంతంలో ఆ మొక్కలను నరికివేసి ఆ స్థలంలోనే దేవునిపల్లికి చెందిన (స్వప్నలోక్ కాలానికి సంబంధంలేని) ఒక సంఘం వారు సంఘం భవన నిర్మాణం చేపట్టారు. ఈ విషయం కాలనీలోని అసోసియేషన్‌కు గాని, కాలనీ సభ్యులకు గానీ ఎటువంటి సమాచారం లేదు. స్వప్నలోక్ కాలనీకి సంబంధించిన ఈ మున్సిపల్ స్థలంలో ఇతర కాలనీకి చెందినవారు కొందరు వచ్చి సంఘం నిర్మాణం చేపట్టడంతో కాలనీవాసులందరూ వెంటనే ఈ నిర్మాణం ఇక్కడ చేయకూడదని కాలనీకి కమ్యూనిటీ హాల్ నిర్మించాలి గానీ ఒక సంఘం భవనం నిర్మించడం ఏంటని, వెంచర్ వారు కూడా ఎప్పుడూ దీని గూర్చి మాకు చెప్పలేదు' అని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దేవేందర్‌కు వినతిపత్రం అందించి ఎలాగైనా కాలనీలో సంఘం భవన నిర్మాణం చేపట్టవద్దని కాలనీవాసులు కమిషనర్‌ను కోరారు.



వినతి పత్రం అందజేస్తున్న స్వప్నలోక్ సభ్యులు

ఎమ్మెల్యేను కలిసిన జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి



నవతెలంగాణ-రామారెడ్డి

ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు కల్వకుంట్ల మదన్మోహన్‌రావును జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్‌రెడ్డి బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. అమెరికా నుంచి స్వదేశానికి రావడంతో హైదరాబాద్‌లో ఎమ్మెల్యేను కలిశారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధికి కృషి చేయాలని కోరినట్లు మోహన్ రెడ్డి తెలిపారు.

ఆధ్యాత్మికత ప్రతి ఒక్కరికి అవసరం

- జిల్లా సివిల్ జడ్జ్ పద్మావతి

నవతెలంగాణ-కోటగిరి

ఆధ్యాత్మికత ప్రతి ఒక్కరికి అవసరమని జిల్లా సివిల్ జడ్జ్ పద్మావతి అన్నారు. బుధవారం కోటగిరి మండల కేంద్రంలోని రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో 171 శారదా మాత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా జిల్లా సివిల్ జడ్జ్ పద్మావతి పాల్గొని మాట్లాడుతూ ఆధ్యాత్మికత పురోగమనం ఎంతో మేలు కలిగిస్తుందని దేశంలో ప్రజలందరూ శాంతియుతంగా ఉంటారని, వివేకానంద అడుగుజాడలలో ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని, కోటగిరి వివేకానంద పాఠశాల శారదా మాత జయంతి సందర్భంగా నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు, పాఠశాల యాజమాన్యం విద్యార్థులకు ఆధ్యాత్మిక చింతన పట్ల అవగాహన కల్పించడం సంతృప్తి కలిగించిందన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అవయవ దానం సంఘ అధ్యక్షురాలు కాట్రగడ్డ భారతి, జిల్లా వైద్యాధికారి సుదర్శనం, బోధన్ మున్సిపల్ చైర్మన్ తూము పద్మాశరథరెడ్డి, రామకృష్ణ సేవా సమితి సభ్యులు గోగినేని శివ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సివిల్ జడ్జ్ పద్మావతి

సత్యాన్ని ఆవిష్కరించడమే డీటీయు ధ్యేయం

నవతెలంగాణ-కామారెడ్డి

సత్యాన్ని ఆవిష్కరించడంతో పాటు ఆచరణాత్మకంగా నడుచుకోవడమే ధ్యేయంగా ధర్మ టీచర్స్ యూనియన్‌ను ఏర్పాటు చేసినట్టు డీటీయు ప్రతినిధులు అన్నారు. ఈ సందర్భంగా కామారెడ్డిలో డీటీయు కరపత్రాలను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ.. సత్యాన్ని సమాధి చేసి ఆశల పునాదుల మీద ఈ సమాజాన్ని ఇంకా అజ్ఞానం వైపు తీసుకెళుతున్నారన్నారు. సత్యం వల్లనే సమాజం విజ్ఞానం వైపు దూసుకెళ్తుందన్నారు. అక్షరజ్ఞానం కోసం తమ జీవితాలను పణంగా పెట్టి ఈ సమాజానికి అక్షర విజ్ఞానాన్ని అందించిన సావిత్రి బాయి పూలే బాటలో నడవడానికి ధర్మ టీచర్స్ యూనియన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. మూఢనమ్మకాలు, అసత్యాలు, అవమానాలు ఈ ఆధునిక సమాజాన్ని పట్టి పీడించడం బాధాకరమన్నారు. మహనీయులు జ్యోతిభాపూలే దంపతులు చేసిన అక్షర ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకొని.. సమాజంలో మరింత చైతన్యం తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. కార్యక్రమానికి కామారెడ్డి ధర్మ టీచర్స్ యూనియన్ ప్రతినిధులు తరలివెళ్లారు. సమాజం కోసం సర్వస్వం త్యాగం చేసిన మహనీయుల ఆశయాలే లక్ష్యంగా సమసమాజ స్థాపన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అందులో భాగంగా తమవంతుపాత్రను పోషిస్తామని తెలిపారు. బోధన్‌కు తరలివెళ్లిన వారిలో కామారెడ్డి ధర్మ టీచర్స్ యూనియన్ ప్రతినిధులు గాదెల పల్లవి, ఉపాసన, గడ్డం నర్సయ్య, ఎల్లగారి శంకర్, అశోక్, హరికిషన్, సాయికుమార్, తిరుపతి తదితరులున్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న నాయకులు

ఎల్లమ్మకుంట జీపీకి జిరాక్స్ ప్రింటర్ వితరణ

- అందజేసిన మాజీ ఎంపీపీ యాదగిరి



జిరాక్స్ ప్రింటర్‌ను అందజేస్తున్న ఎంపీపీ

నవతెలంగాణ-మోపాల్

మండలంలోని ఎల్లమ్మ కుంట గ్రామపంచాయతీకి మాజీ ఎంపీపీ యాదగిరి ప్రింటర్ మిషన్‌ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ ప్రజాపాలనలో దరఖాస్తును చేసుకోవాలని, వచ్చింది మన ప్రభుత్వమని పేదల ప్రభుత్వం కాబట్టి ప్రతి ఒక్క నిరుపేదకి ప్రభుత్వ సంక్షేమ పథకాల అందుతాయని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి, రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి తో కలిసి గ్రామాన్ని, మండలాన్ని మరింత అభివద్ధి చేసుకుంటామని అన్నారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సంజీవ్, మరియు మండల ఎంపీడీవో లింగం నాయక్ ,ఏపీఎం మోహన్ తదితరులు పాల్గొన్నారు

పలుగుగుట్ట మహారాజ్‌కు సన్మానం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని దూపల్లి గ్రామంలో పలుగు గుట్ట మంగి రాములు మహారాజ్‌ను దూపల్లి గ్రామ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సన్మానం నిర్వహించారు. గ్రామదేవతల ప్రతిష్టాపన కోసం విచ్చేసి గత మూడు రోజులుగా వేదమంత్రాలతో విగ్రహ ప్రతిష్టాపనకు విచ్చేసిన ఆయనకు ఘనంగా శాలువ కప్పి పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శనిగరం సాయిరెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు లింగన్న యాదవ్, కోశాధికారి నాగరాజ్, దేవదాస్, నారాయణరెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



డోన్గాం అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన



అంగన్‌వాడీలో అన్నప్రాసన

నవతెలంగాణ-జుక్కల్

మండలంలోని డోన్గాం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన కాక్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెంటర్ టీచర్ ఈశ్వరీ మాట్లాడుతూ.. విద్యార్థులకు, బాలింతలకు, గర్భిణీలకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు పౌష్టికాహారం ప్యాకేట్లను అందించారు. అనంతరం అన్నప్రాసన, అక్షరభ్యాసం చేయించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్, గర్భిణీలు, బాలింతలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం కార్యవర్గం నియామకం

నవతెలంగాణ-ఎడపల్లి

మండలంలోని పోచారం గ్రామంలో అఖిల భారత ప్రగతిశీల రైతు, సిపిఐఎంఎల్ ప్రజాపంథా సంఘాల మహాసభను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ డివిజన్ కార్యదర్శి డి.రాజేశ్వర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రైతులకు గత ప్రభుత్వం రూ.లక్ష రూపాయల రుణమాఫీ చేయకపోవడంతో రైతన్నలు అనేక ఇబ్బందులు పడుతున్నారని నాయకులు గుర్తు చేశారు. రైతుబంధు నిధులను విడుదల చేయాలని ఆరు గ్యారెంటీలు అమలుచేసి పేద ప్రజలకు అందే విధంగా అఖిలాభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేస్తుందని అన్నారు. అనంతరం నూతన కమిటీ ఎడపల్లి మండల అధ్యక్షుడిగా కే సుదర్శన్, మండల ప్రధాన కార్యదర్శిగా మధు, ఉపాధ్యక్షులు కొండ్ర లక్ష్మణ్, సహ కార్యదర్శి, కోశాధికారి కిరణ్‌ను ఎన్నుకున్నారు.

అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం మండల అధ్యక్షులు శ్రీపతి మల్లేష్, ఉపాధ్యక్షులు హనుమాన్లు, ప్రధాన కార్యదర్శి బండారి లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఎర్రన్న, కోశాధికారి పోశెట్టిని రైతు సంఘం రాష్ట్ర నాయకులు నాగన్న, పార్వతి, రాజేశ్వర్, షేక్ నసీర్, కాశా రవి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న రాజేశ్వర్

ఎర్ర జొన్న పంటకు పేను బంక నివారణకు చర్యలు చేపట్టాలి

- కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి



ఎర్ర జొన్న పంటకు పేను బంక రోగం వచ్చిందని నివారణకు చర్యలు చేపట్టాలని కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ బుధవారం తెలిపారు. మండలంలోని చింతలూరు గ్రామంలో ఎర్ర జొన్న పంటను మండల వ్యవసాయ అధికారి దేవిక పరిశీలించి పేనుబంక రోగం వచ్చిందని నివారణకు చర్యలు చేపట్టాలని తెలియజేశారని కొలీ ప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్ తెలిపారు. నివారణకు ఎకరానికి ఎసిఫేట్ 500 గ్రాములు లితాల్ 50 ఎంఎల్ ఇసుకలో కలిపి ఎర్ర జొన్న పంటకు భూమి తేమ శాతం ఉన్నప్పుడు చల్లుకోవాలని ఏవో తెలిపారన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి దేవిక, కొలిప్యాక్ సింగిల్ విండో చైర్మన్ నాగుల శ్రీనివాస్, మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారి భాస్కర్, రైతులు పాల్గొన్నారు

చిన్న ఆత్మకూరులో బోరు తవ్వకం పనులు ప్రారంభం

నవతెలంగాణ-నాగిరెడ్డిపేట్

మండలంలోని చిన్న ఆత్మకూరు గ్రామంలో బుధవారం జడ్పీటిసి మనోహర్‌రెడ్డి బోరు తవ్వకం పనులు ప్రారంభించినట్లు తెలిపారు. లక్ష ఇరవై ఐదు వేలు జెడ్పి నిధులతో ఈ బోరు తవ్వకం పనులు ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయన వెంట సర్పంచ్ బాల్‌రెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్ గ్రామస్తులు పాల్గొన్నారు.



బోరు పనులు ప్రారంభిస్తున్న జడ్పీటీసీ

పలు గ్రామాల్లో అయోధ్య రాములవారి అక్షింతల శోభాయాత్ర

నవతెలంగాణ-రెంజల్

మండల కేంద్రమైన రెంజల్, బోర్గం గ్రామాలలో భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో అయోధ్య రాముల వారి అక్షంతల శోభాయాత్రను నిర్వహించారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా రాములవారి చిత్రపటాలను పల్లకిలో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. అనంతరం రాములవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం ప్రతి ఇంటికి చేరేలా అక్షంతాలను పంపిణీ చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులతో పాటు గ్రామ పెద్దలు మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.



శ్రీ రాములవారి అక్షింతల శోభాయాత్ర

తపస్ క్యాలెండర్ అవిష్కరించిన ఉపాధ్యాయ సంఘం

నవతెలంగాణ-జుక్కల

మండలంలోని తపస్ ఉపాధ్యాయ యూనియన్ ఆధ్వర్యంలో 2024 క్యాలెండర్‌ను అవిష్కరించినట్టు తపస్ మండల అధ్యక్షుడు జయచంద్ తెలిపారు .ఈ సందర్భంగా క్రేమాజీకల్లాలీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్ఎన్ఓ జనార్ధన్ చేతుల మీదుగా అవిష్కరించారు అనంతరం మాట్లాడుతూ.. ఉపాధ్యాయ వృత్తి గౌరవ ప్రదమైనదని తెలిపారు. కార్యక్రమంలో తపస్ యూనియన్ మండలాధ్యక్షుడు జయచంద్, ఉపాధ్యాక్షులు జనార్ధన్, కార్యదర్శి రాకేష్, క్రేమాజీకల్లాలీ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

క్యాన్సర్‌తో బాధపడుతున్న బాధితులకు రూ. లక్ష ఆర్థికసాయం

- మానవత్వం చాటుకున్న ఏ అండ్ డి ఫౌండేషన్

నవతెలంగాణ-కంఠేశ్వర్

కోట గల్లి ప్రాంతానికి చెందిన సంజీవ్ అశ్వినిల కూతురు మనో శ్రేష్టకు గత ఆరు నెలలుగా క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న మనో శ్రేష్టకు (ఏ అండ్ డి) ఫౌండేషన్ నుంచి లక్ష రూపాయలు (ఏ అండ్ డి) ఫౌండేషన్ ద్వారా విజయపాల్ రెడ్డి, రజిత బుధవారం అందించారు. దాతలు ముందుకు వచ్చి సహాయం చేయాలని తల్లిదండ్రులు కోరారు. సహాయం చేసేవారు ఈ నెంబర్ 9989869672, 9553702793 సంప్రదించాలని కోరారు.

ఆన్‌లైన్ ప్రచారాలను చూసి మోసపోవద్దు

నవతెలంగాణ-ముప్కాల్


అవగాహన కల్పిస్తున్న ఏఎస్ఐ సురేశ్, ఎస్‌వో వినోద

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో బుధవారం ముప్కాల్ పోలీసు బృందం ఆధ్వర్యంలో 'సైబర్ సేఫ్టీ అండ్ నేషనల్ సెక్యూరిటీ' అనే ట్రాఫిక్ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించినట్టు పాఠశాల ఎస్వో. వినోద తెలిపారు. ఏఎస్సై సురేష్ మాట్లాడుతూ.. ఆన్‌లైన్‌లో తప్పుడు ప్రచారాలను చూసి మోసపోవద్దని సూచించారు. ఆన్‌లైన్ మోసాలకు గురైన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అన్నారు. కార్యక్రమంలో ఏఎస్సై తోగరి సురేష్, మహిళ కానిస్టేబుల్ రమని, కానిస్టేబుల్ సురేష్, పాఠశాల బృందం పాల్గొన్నారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- కమ్మర్‌పల్లి ఎస్ఐ రాజశేఖర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలకేంద్రంలోని స్థానిక కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎస్ఐ రాజశేఖర్ కార్యక్రమానికి హాజరైన ప్రజలకు సైబర్ రక్షణ, జాతీయ భద్రత అనే అంశంపై అవగాహన కల్పించారు. ప్రతి నెల మొదటి బుధవారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానిత వ్యక్తులు ఫోన్ చేస్తే బ్యాంకు వివరాలు గానీ, ఓటిపి నంబర్లు గాని చెప్పొద్దని సూచించారు. సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించకపోతే ఆర్థికంగా నష్టపోయేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. అనుమానిత నంబర్ల నుండి ఫోన్లు వస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అప్రమత్తంగా ఉంటే సైబర్ మోసగాళ్ల ఉచ్చులో చిక్కుకోకుండా తప్పించుకోవచ్చు అన్నారు.

సావిత్రిబాయి పూలే జయంతిని

మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

- మహిళల చదువుకోసం పాటుపడిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి
- 193 జయంతి సందర్భంగా ఘన నివాళ్లు

సావిత్రిబాయి పూలే 193 జయంతిని బుధవారం వామపక్ష పార్టీలు, ఉపాధ్యాయ సంఘాలు, కులసంఘాలు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఆమె మొదటి ఉపాధ్యాయురాలిగా మహిళల విద్యకోసం పాటుపడిన సామాజిక వేత్తని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల వారికే కాకుండా అగ్ర వర్ణాల నిరుపేదలకు కూడ తాను స్థాపించిన పాఠశాలలో 150 సంవత్సరాల క్రిందటే చదువు నేర్పిన గొప్ప దార్శనికురాలు సావిత్రి బాయి పూలేనని అన్నారు. దాదాపు 52 పాఠశాలలు స్థాపించి సామాజ అభ్యున్నతికి పని చేశారని తెలిపారు.

నవతెలంగాణ-విలేకరులు


నిజామాబాద్ రూరల్ : సారంగపూర్ బీఈడీ కళాశాలలో..


కంఠేశ్వర్ : నివాళ్లు అర్పిస్తున్న మేయర్, నాయకులు



కంఠేశ్వర్ : ఎస్ఎఫ్ఐ సెమినార్‌లో మాట్లాడుతున్న అసిస్టెంట్ ప్రొఫెసర్

కంఠేశ్వర్ :సావిత్రిబాయి పూలే జీవితాన్ని విద్యార్థులంతా ఆదర్శంగా తీసుకోవాలి అని తెలంగాణ యూనివర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఇంగ్లీష్ డాక్టర్ స్వామి రావు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ ఎఫ్ ఐ) నిజామాబాద్ నగర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కోటగల్లి బాలికల జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. తన భర్తద్వారా చదువు నేర్చుకుని మొదటి మహిళా టీచర్‌గా ఎదిగారని అన్నారు. పేదలకు ఉచిత విద్యను అందించేందుకు నాగపూర్‌లో విద్యాలయాలు స్థాపించారని అన్నారు. సత్యశోధక్ సమాజం ఏర్పాటు చేసి బాల్యవివాహాలను, అంటరానితనన్ని అంతం చేయడానికి కృషి చేశారని తెలిపారు. రెండు వేల మంది అనాథలను దత్తత తీసుకున్నారని అన్నారు. విద్యార్థులంతా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిబాపూలే, సావిత్రి బాయి పూలే మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ నుస్రత్ జహన్ , కాలేజి లెక్చరర్ సాయిలు , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు , రాచకొండ విగ్నేష్, బోడ అనిల్,నగర అధ్యక్ష కార్యదర్శులు విశాల్, పోషమైన మహేష్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు దీపిక, నాయకులు పాల్గొన్నారు.

తొలిసారి మహిళా హక్కుల కొరకు నినదించిన గళం సావిత్రిబాయి పూలే అని సావిత్రిబాయి పూలే జయంతిని జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరపాలని సావిత్రిబాయి పూలే చరిత్రను పాఠశాలలోని పాఠ్యాంశాల్లో చేర్పించాలని నిజామాబాద్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం, బీసీ ఉద్యోగ సంఘాలు డిమాండ్ చేశారు.

సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇండ్లు, ఇళ్ల స్థలాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో కన్వీనర్ మల్యాల గోవర్ధన్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

సమాజంలో బడుగు బలహీనవర్గాల జీవితాలలో విద్యా వెలుగులు నింపిన సామాజిక శాస్త్రవేత్త సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని విద్యార్థిని, విద్యార్థులంతా నింపుకోవాలని గూపన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ శకుంతల దేవి అన్నారు.

మహిళలకు చదువు నిరాకరించిన రోజుల్లో మనువాద పురుషాధిక్య దోపిడి వ్యవస్థను ధిక్కరించి మహిళలకు చదువు నేర్పిన భారతీయ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రమ్మ పూలే జయంతిని ఉపాద్యాయ దినోత్సవంగా ప్రకటించాలని బహుజన లెఫ్ట్ మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ సబ్బని లత డిమాండ్ చేశారు. నిజామాబాద్‌లోని అంబేద్కర్ కాలనీలో గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం నిజామాబాద్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిజామాబాద్‌లోగల సావిత్రీబాయి పూలే విగ్రహానికి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండగంగాధర్ పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మల్యాల సుమన్ ఉపాధ్య క్షులు నల్వాల నరసయ్య, ట్రాన్స్ పోర్ట్ రంగం రాష్ట్ర నాయకులు కఠారి రాములు, ఐద్వా నగర అధ్యక్షులు లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

మహిళల జీవితాలలో వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని నిజామాబాద్ నగర మేయర్ దండు నీతూ కిరణ్ అన్నారు. నిజామాబాద్ నగరంలోని అంబేద్కర్ కాలనీలోని విగ్రహానికి పూలమాల వేసి నివాళు అర్పించారు. మహిళలకు విద్యను అందించటానికి పాఠశాలను ఏర్పాటు చేసి ఎన్నో వివక్షలను ఎదుర్కొని మహిళల అభ్యున్నతికి కృషి చేసిన చదువుల తల్లి సావిత్రి బాయి అని అన్నారు.

బీసీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని ఐటిఐ ప్రాంగణంలోగల సావిత్రి బాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పూలే దంపతులకు భారతరత్న అవార్డు ను ప్రకటించాలని ఆయన అన్నారు. సావిత్రి బాయి పూలే జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలన్నారు.ఆమె పేరిట ఏర్పాటు చేసిన బిసిటియు సావిత్రి బాయి పూలే పురస్కారాల కార్యక్రమం 9వ వార్షికోత్సవం ఈ నెల 12 వ తేదీ న న్యూ అంబేద్కర్ భవనం లో నిర్వహిస్తున్నామన్నారు. దీనికి ముఖ్య అతిథులుగా జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ గోపాలకృష్ణ, ఉపాధ్యక్షులు శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి నర్సయ్య, గౌరవ సలహాదారులు డి. విజయ్ కుమార్, సుదర్శన్, డిచ్ పల్లి మండలం బిసిటియు అధ్యక్షులు కొట్టాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నిజామాబాద్‌సిటీ:జనవరి 3న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ అన్నారు. చాతుర్వర్ణ వ్యవస్థ, మనువాద దురాగతాలనెదిరించి అణగారిన వర్గాల అభ్యున్నతికి కృషిచేసిన యోధురాలు సావిత్రిబాయిపూలే అని తెలిపారు. నిజామాబాద్ జిల్లాకేంద్రంలోని సిపిఐ కార్యాలయం లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భానోత్ రఘురాం మాట్లాడుతూ.. మహిళ విద్యావంతురాలైతే జాతీయ మహోన్నతికి ఎదుగుతుందని లోకానికి చాటిచెప్పిన భారత తొలి ఉపాధ్యాయి సావిత్రిబాయి పూలేనే అని అన్నారు.

నేడు మహిళలు విద్యను అభ్యసిస్తున్నారంటే సావిత్రీబాయి పూలే తలపెట్టిన మహత్తర కార్యమే అని రాష్ట్ర కన్వీనర్ పోతనకర్ లక్ష్మీనారాయణ, జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు అన్నారు. ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళుఅర్పించారు. కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు ఏం స్వప్న, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణరావు, జిల్లా కార్యదర్శి సుధాకర్, శివకుమార్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అధ్యక్షుడు నవత ప్రతాప్, ఉపాధ్యక్షులు చైతన్య చంద్ర, నగర కార్యదర్శి చింతకాయల రాజు, యూత్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పోతాన్కర్ సందీకర్, ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల అనిల్, జాతీయ బిసి సంక్షేమ సంఘం నాయకులు ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్, పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి:మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. అనంతరం బాబాసాహెబ్ అంబేద్కర్ క్యాలెండరు ఆవిష్కరించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మాల, మాదిగ, బుడగ జంగం అన్ని కులాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సిరికొండ: మండలంలోని కిడ్స్ పార్క్ స్కూల్లో కరెస్పాండెంట్ జాకీర్ హుస్సేన్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాల తొలి ఉపాధ్యాయరాలు గంగామణిని కరస్పాండెంట్ శాలువతో సన్మానించారు.

సిరికొండలో కుల వివక్ష పోరాట సంఘం మండల అధ్యక్షులు దేవుడుగొల్ల శంకర్ ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే జయంతిని నిర్వహించారు.

సావిత్రిబాయి పూలె చిత్రపటానికి ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య పాఠశాల మహిళా ఉపాధ్యాయ సిబ్బందితో కలిసి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.

మండలంలోని ముషీర్‌నగర్ గ్రామంలోగల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో సావిత్రిబాయిపూలే జయంతిని నిర్వహించారు.

ఆర్మూర్ :పట్టణంలోని మామిడిపల్ నలంద పాఠశాలలో ప్రార్థన సమయంలో పూలే జీవిత చరిత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ లక్కారం రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ లక్కారం సాగర్ ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. గాంధీ నగర్‌లోగల ఆక్స్‌ఫర్డ్ పాఠశాలలో, యోగేశ్వర కాలనీ లిల్లీపుట్ పాఠశాలలో, శాస్త్రి నగర్ లో గల సిపిఎం కార్యాలయంలో సావిత్రి పూలే చిత్రానికి మాలవేసి ఆమె గొప్పతనాన్ని తెలిపారు. కార్యక్రమంలో లిల్లీపుట్ కరస్పాండెంట్ రామకృష్ణ, ఆక్స్ఫర్డ్ పాఠశాల కరస్పాండెంట్ మానస గణేష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన భర్త అడుగుజాడల్లో నడుస్తూ మహిళల చదువుకోసం 9 మంది విద్యార్థులతో ఒక పాఠశాల ప్రారంభించిందన్నారు. సత్యశోధకు సమాజ్ ప్రారంభించి బాల్యవివాహాలు, సతీసహగమనం, మూఢనమ్మకాలు వంటి వాటి నిర్మూలనకు ఎంతో కృషి చేశారన్నారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను సన్మానించారు కార్యక్రమంలో లిల్లీపుట్ పాఠశాల ప్రిన్సిపాల్ దాస్, సిపిఎం పట్టణ అధ్యక్షులు కుతాడి ఎల్లయ్య ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

బాల్కొండ:మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రఘు రాజు ముఖ్యఅతిథిగా పాల్గొని సావిత్రిబాయి చేసిన సంఘ సంస్కరణలను విద్యార్థులకు వివరించారు. రఘు రాజు చేతులమీదుగా రాష్ట్రస్థాయి బీచ్ వాలీబాల్ పోటీలలో గోల్డ్ మెడల్ సాధించిన ఆకాష్ విజ్ఞాన్ రాజు ను సన్మానించారు. మహిళా ఉద్యోగిలను కూడా సన్మానించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చిన్నయ్య అధ్యాపకులు పాల్గొన్నారు.

ముప్కాల్:మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే జయంతిలో ప్రధానోపాధ్యాయులు గంగారాం మాట్లాడుతూ ఆమె ఆశయ సాధనకు విద్యార్థులు చొరవ చూపాలని సూచించారు. మండలంలోని ఆయా ప్రభుత్వ ఉన్నత పాఠశాలు, ప్రాథమిక, కేజీబీవీ, ప్రయివేటు పాఠశాలల్లో 'సావిత్రి బాయి పూలే' జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కేజీబీవీ పాఠశాల ఎస్వో వినోద, ఎస్ఎంసీ చైర్మన్లు పాల్గొన్నారు..

ఏర్గట్ల:తాళ్ళరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్థానిక పూలే అంబేద్కర్ యువజన సంఘ సభ్యుల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతిని నిర్వహించారు. యూత్ సభ్యులు 60 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు,పెన్నులు పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, గోపి, ప్రవీణ్, దేవేందర్, రంజిత్, మహేందర్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి:తెలంగాణ యూనివర్సిటీలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా (ఎన్ఎస్‌యుఐ) తెలంగాణ యూనివర్సిటీ అధ్యక్షుడు కొమిర శ్రీశైలం అధ్వర్యంలో సావిత్రిబాయికి నివాళులు అర్పించారు. అసమానతలు లేని సమాజం కోసం సావిత్రిబాయి పూలే స్ఫూర్తితో పోరాటం చేయాలని తెలంగాణ యూనివర్సిటీ పిడిఎస్‌యూ ప్రధాన కార్యదర్శి జయంతి పిలుపునిచ్చారు. టీయూలోని గర్ల్స్ హాస్టల్ ముందు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నిజామాబాద్‌రూరల్:తెలంగాణ విశ్వవిద్యాలయం సారంగాపూర్ బీఈడీ కళాశాలలో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎస్ రవీందర్ మాట్లాడుతూ నేటి మహిళలు సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాల్లో విజయాన్ని సాధించాలన్నారు. కార్యక్రమంలో అకాడమిక్ కోఆర్డినేటర్ సువర్చల, డాక్టర్ ఆర్ కరుణాకర్, డాక్టర్ వన్నెల్ దాస్ శ్రీనివాస్, పోలపల్లి శ్రీకాంత్, హరిత, లింగమూర్తి, గణేష్, నరేందర్, పోశెట్టి, నరసింహారెడ్డి, నుజత్, శోభ, ప్రసాద్ యాస్మిన్, సందీప్, విద్యార్థులు పాల్గొన్నారు


ఏర్గట్లలో..



సిరికొండ : కిడ్స్ పార్క్ పాఠశాలలో..


కంఠేశ్వర్ : కేవీపీఎస్ ఆధ్వర్యంలో


ఆర్మూర్: లిల్లీపుట్ పాఠశాలలో..


జక్రాన్‌పల్లిలో..


బాల్కొండ : కళాశాలలో..


కంఠేశ్వర్ : బహుజన లెఫ్ట్ మహిళా సంఘం ఆధ్వర్యంలో..



నిజామాబాద్‌సిటీ : ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో..


నిజామాబాద్‌సిటీ :జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



ముప్కాల్ : కేజీబీవీలో..

కరోనా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

దేశంలో, ముఖ్యంగా మన తెలంగాణ రాష్టంలో కూడా మళ్ళీ కరోనా కొత్త వేరెంట్ కేసులు వస్తున్నాయి.... కాబట్టి నగర ప్రజలందరు అప్రమత్తంగా ఉండాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ సూచించారు. బుధవారం మీడియా ద్వారా నగర ప్రజల కోసం ఒక సందేశాన్ని విడుదల చేశారు. బయటికి వెళ్ళేటప్పుడు తప్పనిసరిగా మాస్క్ ధరించాలి.. చలి తీవ్రత కూడా ఎక్కువ ఉన్నందున ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్దులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి... మన నిజామాబాదు జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లొ సూపరిడెంట్ మరియి వైద్యులతో మాట్లాడి ప్రతేక వార్డు ఏర్పాటు చేయడం జరుగుతుంది కాబట్టి ప్రజలు భయభ్రాంతులకు గురికాకుండా,ఎటువంటి వ్యాధి లక్షణాలు అనిపించినా వెంటనే హాస్పిటల్ వెళ్లి టెస్ట్ చేసుకొని మిగతా వారికీ సోకాకుండ జాగ్రత్తలు తీసుకోవాలని కోరుకుంతున్న ప్రజల తప్పకుండా బయట కు వచ్చేటప్పుడు మాస్క్ పెట్టు కోవాలని అర్బన్ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాను

గ్రామసభల్లో దరఖాస్తుల వెల్లువ

నవతెలంగాణ-బాల్కొండ

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన అభయహస్తం కార్యక్రమానికి మండల పరిధిలోని గ్రామాలలో ప్రత్యేక గ్రామసభలు నిర్వహించారు. బుధవారం మండలంలోని కిసాన్ నగర్, చిట్టాపూర్ గ్రామాల్లో సభలు నిర్వహించారు. ప్రతి గ్రామ సభలో ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన కౌంటర్ల ద్వారా ప్రజలు భారీ స్థాయిలో దరఖాస్తులు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు జరిగిన దరఖాస్తు స్వీకరణలో మండలానికి చెందిన 10 గ్రామాల వ్యాప్తంగా అభయ హస్తం పథకాల కోసం 8524 దరఖాస్తులు రాగా, రేషన్ కార్డు కు సంబంధించి 2686 దరఖాస్తులు వచ్చినట్టు ఎంపీడీవో సంతోష్ కుమార్ తెలిపారు. అభయాహస్తం దరఖాస్తుల స్వీకరణ ఈనెల 6 వరకు గ్రామపంచాయతీ కార్యాలయల వద్ద కొనసాగుతుందని, అనంతరం ఎంపీడీవో ఎమ్మార్వో కార్యాలయాల వద్ద దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రఘురాజ్, ఎమ్మార్వో శ్రీధర్, డిప్యూటీ ఎమ్మార్వో వినోద్, చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ వనజ గోవర్ధన్ గౌడ్ ,కిసాన్ నగర్ గ్రామ సర్పంచ్ తులసి నాగభూషణం, ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏపీఓ ఇందిర, కార్యదర్శులు శ్రీధర్, రేణుక దేవి, అధికారులు పాల్గొన్నారు.



కిసాన్‌నగర్‌లో దరఖాస్తు స్వీకరిస్తున్న స్పెషల్ ఆఫీసర్ రఘురాజ్

ముఖ్యమంత్రి సెక్రటరీగా ఐఎఫ్ఎస్ అధికారి జి చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-బాల్కొండ



బాల్కొండ మండల పరిధిలోని జలాల్ పూర్ గ్రామానికి చెందిన చంద్రశేఖర్ రెడ్డి బుధవారం ముఖ్యమంత్రి సెక్రటరీగా నియామకం కావడంతో హర్షం వ్యక్తం చేస్తూ బుధవారం జలాల్ పూర్ గ్రామ ప్రజలు సంబరాలు చేసుకున్నారు. ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ విసి, ఎండిగా చంద్రశేఖర్ రెడ్డి విధులు నిర్వహించారని అన్నారు. ముఖ్యమంత్రి సెక్రటరీగా నియామకం కావడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు.

జాతీయ కరాటే పోటీల్లో సత్తాచాటిన ముదేల్లి యువకుడు



నవతెలంగాణ-గాంధారి

మండలంలోని ముద్దెల్లి గ్రామానికి చెందిన యువకుడు హైదరాబాద్‌లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో పాల్గొన్నారు. వివిధ రాష్ట్రాల నుండి శిక్షణ పొందిన యువకులు పాల్గొన్నారు ఈ పోటీలలో గాంధారి మండలంలోని ముదెల్లి గ్రామానికి చెందినా కాగులా పద్మ మోహన్ యాదవ్ దంపతుల కుమారుడు విష్ణువర్ధన్ యాదవ్ బోధన్ జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. కరాటేపై మక్కువతో కరాటేలో శిక్షణ పొందుతున్నాడు. హైదరాబాద్‌లో జరిగిన జాతీయ కరాటే పోటీలలో స్పైరింగ్, ఫైట్ విభాగాలలో సిల్వర్ మెడల్ సాధించి తన సత్త చాటాడు. అటు చదువులో, ఇటు కరాటేలో ఉత్తమంగా రానిస్తున్నందుకు విష్ణు వర్ధన్ యాదవ్‌ను కాలేజ్ యాజమాన్యంతో పాటు గాంధారి మండల ప్రజలు ముదేల్లి గ్రామప్రజలు అభినందించారు.

మున్నూరు కాపు సంఘానికి రూ.16,011 అందజేత



నవతెలంగాణ-మద్నూర్

మండల కేంద్ర మున్నూరు కాపు సంఘానికి రిటైర్డ్ ఉపాధ్యాయులు సుంకూర్వార్ హనుమంత్ సంఘం భవన నిర్మాణానికి రూ.16,011 ఉపాధ్యాయుని కుమారుడు అంజయ్య బుధవారం సంఘం భవనంలో మున్నూరు కాపు మండలాధ్యక్షులు సారంగలవార్ గంగారాంకు మున్నూరు కాపు సంఘం నాయకులకు అందజేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జనరల్ సెక్రెటరీ సందూర్‌వార్ హనుమాన్లు, ఉపాధ్యక్షులు కర్లవారు సాయిలు, అనుమువార్ హనుమాన్లు, సంఘం కోశాధికారి ధైదల్ చందర్, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

బాలిక విద్యను ప్రోత్సహించిన
మహనీయురాలు.. సావిత్రిబాయి ఫూలే

- నివాళులర్పించిన పలువురు



జుక్కల్ : ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నివాళి అర్పిస్తున్న దృశ్యం



వర్ని : నివాళులర్పిస్తున్న సీపీఐ(ఎం) నాయకులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

బోధన్ : బాలిక విద్యను ప్రోత్సహించిన మహానీయురాలు సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలను బోధన్, సాలూర మండలాల్లో ఘనంగా నిర్వహించారు. మండలంలోని ఖాజాపూర్ గ్రామంలో దళిత సంఘం నాయకులు సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో భీమ్‌రావ్ శేరే, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు శంకర్, సయ్యాజి, పీరాజి, గంగారాం, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సాయి ఆదర్శ యువతి మండలి ఆధ్వర్యంలో..

బోధన్ పట్టణంలో సాయి ఆదర్శ యువతి మండలి ఆధ్వర్యంలో 18వ వార్డు శ్రీనివాస్‌నగర్ క్యాంపులో గల అంగన్వాడీ కేంద్రంలో గ్రామస్తులు సావిత్రిబాయిపూలే 192వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో రమణ, జ్యోతి, శ్రీనివాస్, విజయ, దేవమ్మ, గంగామణి, గౌసియ, ఖాజాబి, శంకర్, మాణిక్యం, సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

వర్ని : మహిళలకు విద్య నేర్పిన భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జీవితం మహిళలకు ఆదర్శనీయమని సీపీఐ(ఎం) వర్ని ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ కొనియాడారు. సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాలవేసి, దేశంలో మహిళా విద్యాభివృద్ధి కోసం ఆమె చేసిన మహెూన్నత సేవలను గుర్తు చేశారు. ఆడపిల్లను పుట్టనిద్దాం, బతకనిద్దాం, ఎదగనిద్దాం, చదవనిద్దాం నినాదంతో మహిళా సమాజం మనువాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సత్యనారాయణ, సచిన్, బస్వంత్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : భారతదేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళలకు మొట్టమొదటి పాఠశాల స్థాపించిన సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే 193వ జయంతి జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు జిల్లా బీసీ మహిళా సంఘం ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఆఫీస్ ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం సోషల్ మీడియా ఇన్చార్జ్ రాజేందర్, బీసీ యూత్ జిల్లా అధ్యక్షులు రాజీవ్ కుమార్, కామారెడ్డి మండలాధ్యక్షులు కొట్టూరి జగదీశ్వర్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్నూర్ : మహిళా విద్య అభివృద్ధికి ఎనలేని కృషిచేసిన సావిత్రిబాయి పూలే అని మున్నూరు కాపులు ప్రత్యేకంగా గుర్తు చేశారు. మున్నూరు కాపు సంఘం భవనంలో ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులంతా నివాళులర్పించారు. జయంతి వేడుకల్లో మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు సారంగులవారు గంగారం, మద్నూర్ గ్రామ మున్నూరు కాపు సంఘం జనరల్ సెక్రెటరీ సందుర్వార్ హనుమాన్లు, ఉపాధ్యక్షులు కర్ల సాయిలు, అనుమువార్ హనుమాన్లు, కోశాధికారి ధైదల్ చందర్, సంఘం సభ్యులు అయోధ్య శ్రీ రామ ట్రస్టు సభ్యులు ఆర్మూర్వార్ హనుమాన్లు, సక్కర్ల నరేష్, సంగం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గాంధారి : ప్రగతి శీలా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గాంధారి మండల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు సతీష్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే తన బాల్యంలో ఎన్నో ఇబ్బందులు, అవమానాలు భరిస్తూ తన భర్త జ్యోతి బాపూలే సహకారంతో చదువు నేర్చుకొని అణగారిన అట్టడుగువర్గాల కోసం పాఠశాలలు స్థాపించి బాలికలకు చదువు నేర్పించిన గొప్ప సంఘసంస్కర్త అన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మోజీరామ్, నాయకులు రమేష్, రాజు, ప్రవీణ్ విద్యార్థులు పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని సజ్జనపల్లి పాఠశాలలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ ఆధ్వర్యంలో బడి బయట పిల్లల సర్వేను బుధవారం నిర్వహించారు. గత కొన్ని రోజులుగా పాఠశాల మాని విద్యార్థి ఏడో తరగతి చదివి మానివేసిన పెద్దల సంతోష్ అనే విద్యార్థిని గుర్తించారు. అనంతరం తల్లిదండ్రులు అవగాహన కల్పించారు. పాఠశాలకు కచ్చితంగా పంపించాలని సూచించారు. అనంతరం పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ మాట్లాడుతూ సమాజంలో ఎన్నో దురాచారాలను రూపుమాపిన సంఘసంస్కర్త అన్నారు. పాఠశాలకు చెందిన పద్మ, కవిత ఉపాధ్యాయులకు శాలువాకప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బన్సీ, సంగమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

పిట్లం : అమ్మాయిలు చక్కగా చదువుకోవడానికి కారణం సావిత్రిబాయి పూలేనే అని బిసి సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి లోక సంతోష్ అన్నారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం మండల శాఖ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ దేవిసింగ్, రిటైర్డ్ ఉపాధ్యాయులు రామాగౌడ్, సుభాష్, బీసీ సంఘం యూత్ అధ్యక్షులు కాటేపల్లి హన్మాండ్లు, వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్‌రాజ్, సోషల్ మీడియా మండల ఇన్చార్జి అఫ్రోజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కుమ్మరి శేఖర్, పద్మశాలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. బడుగు బలహీన, అనుగారిన వర్గాలకు, స్త్రీలకు విద్యను అందించిన ఘనత సావిత్రిబాయి పూలేకు చెందుతుందని కొనియాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మధు శ్రీవాత్సవ, జిల్లా ఎస్సీ, ఎస్‌టి అధ్యక్షులు రాజు, అధ్యాపకులు రాజా గౌడ్, వెంకటరాజు, అశోక్‌గౌడ్, నాగేష్‌బాబు, తిరుపతి, రమేష్, సిద్ధయ్య చైతన్య, కృష్ణవేణి, జగదీష్, లక్ష్మీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని నీలా జిల్లా పరిషత్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్తేపు శంకర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు అబ్బయ్య, తాహెర్, గులాం హైమద్, గైని శ్రీనివాస్, ఆనంద్, ఉర్దూ మీడియం ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జుక్కల్ : మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 196వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండలాధ్యక్షుడు షేక్ ఫిర్దోస్ మాట్లాడుతూ.. సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను విద్యార్థులకు వివరించారు. మండలంలో విద్యార్థులు చదువు మధ్యలోనే అపేస్తున్నారని, ఇది మంచి పరిణామం కాదని అన్నారు. కావున సావిత్రి బాయి పూలేను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలన్నారు. అంతకుముందు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణమోహన్, పండు, విద్యార్థినీ విద్యార్థులు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి : తెలంగాణ రాష్ట్ర కమిటీల పిలుపుమేరకు కామారెడ్డి జిల్లా కేంద్రంలో బిఎల్ఎఫ్, బిఎల్పి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మున్సిపల్ వద్ద గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బిఎల్పి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బీఎల్ఎఫ్ రాష్ట్ర నాయకులు సిరిగాద సిద్ధిరాములు మాట్లాడారు.

సదాశివనగర్ : మండలంలోని పద్మాజీవాడి గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలర్పించారు. కార్యక్రమంలో మామిండ్ల శివరాజ్, నర్సపురం రాజయ్య, మామిండ్ల రాజేందర్, మామిండ్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

కామారెడ్డి : కామారెడ్డి మున్సిపల్ వద్ద గల సావిత్రి బాయి పూలే విగ్రహానికి బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలమాలలతో వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సాప శివరాములు నేత మాట్లాడుతూ చదువుల తల్లి సామాజిక విప్లవ మాతృమూర్తి అని అణగారిన జీవితాల్లో అక్షరధారి చూపించి, సమాజంలో మహిళల విద్య కోసం, మిన్నజాతుల అభివృద్ధి కోసం మూఢ నమ్మకాలను రూపుమాపడానికై అలుపెరుగని పోరాటాలు, మహిళల హక్కుల కోసం నిరంతరం కృషి చేసిన భారతదేశంలోని మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. ప్రముఖ సంఘ సేవకురాలు సావిత్రిబాయి పూలే అని తెలిపారు. 193వ జయంతి సందర్భంగా అక్షర జోహార్లు అని అన్నారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు బి.లత. జిల్లా మహిళ ఉపాధ్యక్షురాలు ఎం.మంజుల, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.రాజు, ఉపాధ్యక్షులు డాక్టర్ సీహెచ్.రాజయ్య పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలగనీయొద్దు

- అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా



కౌంటర్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని సాటాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న దరఖాస్తు కౌంటర్లను బుధవారం అదనపు కలెక్టర్ చిత్ర మిశ్రా పరిశీలించారు. దరఖాస్తు ఫారాలను సిబ్బంది సంయమనం పాటిస్తూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దరఖాస్తు ఫారాలను పూర్తి చేయాలని సూచించారు. స్థానిక ప్రజలకు, సిబ్బందికి మౌలిక సదుపాయాలు కల్పించాలని కార్యదర్శి మహబూబ్ అలీని ఆదేశించారు. ముఖ్యంగా ప్రజల వద్ద ఆధార్‌కార్డు, తెల్ల రేషన్ కార్డుతో పాటు, వారి మొబైల్ నెంబర్లను తప్పకుండా ఎంట్రీ చేయాలని ఆమె సిబ్బందిని ఆదేశించారు. ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. దరఖాస్తు ఫారాలలో ఎలాంటి కొట్టివేతలు దిద్దుడు లేకుండా పూర్తి చేయాలని ఆమె అన్నారు. మండల స్థాయి అధికారులు కౌంటర్ల వద్దకు వెళ్లి పరిశీలించాలన్నారు. ఆమె వెంట సీఈవో గోవింద్ నాయక్, సర్పంచ్ వికార్ పాషా, ఎంపీడీవో శంకర్, డిఎల్పిఓ గౌస్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి మహబూబ్ అలీ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలి

- జిల్లా పంచాయతీ అధికారి జయసుధ



దరఖాస్తులను పంపిణీ చేస్తున్న డీపీవో

నవతెలంగాణ-బోధన్

ప్రజా పాలన గ్రామసభలలో ప్రజల నుంచి వచ్చే దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించాలని జిల్లా పంచాయతీ అధికారి జయసుధ అధికారులకు సూచించారు. బుధవారం బోధన్ మండలంలోని బెల్లాల్ గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు హాజరై దరఖాస్తులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఒక కుటుంబానికి ఒక దరఖాస్తు మాత్రమే చేయాలని, దరఖాస్తు ఫారంలో అవసరమైన పథకానికి ఎంచుకోవాలని ఆమె గ్రామస్తులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను అధికారులు ఎప్పటికప్పుడు ఆన్లైన్ చేయాలని సూచించారు. ప్రజాపాలన గ్రామసభలో గ్రామస్తుల సౌకర్యార్థం తాగునీరు, టెంట్ సౌకర్యం కల్పించాలని అధికారులకు ఆదేశించారు. దరఖాస్తులు సమర్పించే గ్రామస్తుల పట్ల ఓపికతో వ్యవహరించాలని అన్నారు. అనంతరం మండలంలో ఎన్ని దరఖాస్తులు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. బుధవారం సాలూర గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తహసిల్దార్ మల్లయ్య, ఎంఈఓ నాగనాథ్, సర్పంచ్ చంద్రకళ పాల్గొని ప్రజల నుండి దరఖాస్తుల స్వీకరించారు. అలాగే అమ్దాపూర్, బిక్నెల్లి, ఖండగాం గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సభలలో బోధన్ తహసిల్దార్ గంగాధర్, అమ్దాపూర్ సర్పంచ్ సిర్ప మంజుల సుదర్శన్, బిక్నెల్లి సర్పంచ్ నాగకళ, ఖండగాం సర్పంచ్ లాలు, బెల్లాల్ సర్పంచ్ రాజు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ గోపి లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, ఐకెపి ఏ.పీ.ఎం వినోద్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద విగ్రహానికి భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

నవతెలంగాణ-రామారెడ్డి

మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో బుధవారం స్వామి వివేకానంద విగ్రహానికి గ్రామ ప్రథమ పౌరులు దండ బోయిన సంజీవ్, బజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో భూమిపూజ చేశారు. కార్యక్రమంలో బజరంగ్‌దళ్ కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతికుటుంబం దరఖాస్తు చేసుకోవాలి



పలుచోట్ల ప్రజాపాలన దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు



నవతెలంగాణ-విలేకరుల బృందం

వజ్రఖండిలో దరఖాస్తుల స్వీకరణ..

జుక్కల్ : మండలంలోని వజ్రఖండి గ్రామంలో సర్పంచ్ సంజీవ్ పటేల్ అధ్వర్యంలో ప్రజాపాలన ఆరు గ్యారంటీలలో భాగంగా దరఖాస్తు స్వీకరణ ప్రశాంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జుక్కల్ తహసీల్దార్ గంగాప్రసాద్, ఎంపివో యాదగిరి దరఖాస్తుల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించారు. దరఖాస్తుదారులకు తాగునీరు, నీడకోసం టెంట్ సౌకర్యం కల్పించారు. ఉచితంగా దరఖాస్తు ఫారాలను అందుబాటులో ఉంచి యువకులతో వాటిని దరఖాస్తుదారులకు నింపేందుకు సహాయం అందించారు. దరఖాస్తులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు, సర్పంచ్ కేంద్రం వద్ద ఉండి ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ గంగాప్రసాద్, ఎంపివో యాదగిరి, సర్పంచ్ సంజీవ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి దరఖాస్తులను స్వీకరించాలి..

పిట్లం : ప్రజల అభయహస్తం ప్రతి దరఖాస్తులను స్వీకరించాలని ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ బ్రహ్మం కౌంటర్ల అధికారులకు ఆదేశించారు. మండలంలోని గోధుమేగావ్, బండాపల్లి గ్రామాల గ్రామపంచాయతీల ఆవరణలో ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అభయహస్తంలోని 6 గ్యారెంటీ పథకాలకు ఏ ఒక్క కుటుంబం తప్పి పోకుండా వారి దరఖాస్తులలో వారికి కావలసిన పథకాలు, సరైన విధంగా ఉన్నాయో లేదో క్షుణ్ణంగా పరిశీలించి దరఖాస్తులను స్వీకరించాలని వారు సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రామ్మోహన్‌రావు, సెక్రటరీలు, అంగన్వాడీ టీచర్లు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

దోమకొండ : మండలంలోని సీతారాంపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజా పాలనలో భాగంగా ఆరు గ్యారంటీల ప్రభుత్వ పథకాల కోసం ఎంపీడీఓ చిన్నారెడ్డి, సర్పంచ్ నాంపల్లి ఆధ్వర్యంలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ చిన్నరెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీల ప్రభుత్వ పథకాల కోసం గ్రామాలలో 6వ తేదీవరకు మహాలక్ష్మి, రైతుభరోసా, గృహ జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, చేయూత పథకాలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజలు దరఖాస్తులు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీవో తిరుపతి, డిప్యూటీ తహసీల్దార్ రేఖ, పంచాయతీ కార్యదర్శి అరుణ పాల్గొన్నారు.

లింగంపేట్ : మండలంలోని ఎక్కపల్లి గ్రామంలో ప్రజాపాలన దరఖాస్తులను లబ్ధిదారుల నుంచి స్వీకరించినట్టు ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ బన్నీ సక్రు, ఎంపిటిసి విట్టల్ నాయక్, ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్, కార్యదర్శి, గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సదాశివనగర్ : మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రజాపాలనలో 9760 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ లక్ష్మీ తెలిపారు. గత నెల 28న ప్రజాపాలన ప్రారంభించారు. మండలంలోని పలు గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. యాచారం, లక్ష్మీనాయక్ తండా, తుక్కోజివాడి, తిమ్మోజివాడి గ్రామాల్లో ప్రజాపాలన నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ హిమబిందు, ఎంపిడిఓ లక్ష్మీ, సర్పంచ్‌లు లత, పొన్న స్వప్న, రాజమణి, విద్యుత్ ఏఈ ధర్మారెడ్డి, ఏపీఎం రాజిరెడ్డి, రాజమణి, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డి : మండలంలోని బట్టుతాండా, జగదాంబ తాండా, గోకుల్ తాండాలలో ప్రజాపాలన అభయ హస్తం గ్యారంటీల దరఖాస్తుల స్వీకరణను స్థానిక ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మండలంలో ఆయా గ్రామాల్లో దరఖాస్తులను ఆయాగ్రామాల పంచాయతీ కార్యదర్శులు స్వీకరిస్తున్నారు. కార్యక్రమంలో సర్పంచులు రెడ్డినాయక్, రాజునాయక్, మాలోత్ లలితా లింబాద్రి నాయక్, ఎంపీటీసీలు ప్రవీణ్‌గౌడ్, సత్యాలి చంద్రునాయక్, ఎంపీడీవో సవితారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు అరవింద్‌రెడ్డి, రవి, రాజేష్, నాయకులు మద్దికుంట నర్సాగౌడ్, గోకుల్ తాండ మోహన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

రెంజల్ : మండలంలోని పేపర్‌మిల్లు గ్రామంలో గ్రామస్తులకు ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి వాజిద్ హుస్సేన్, ఎంపీడీవో శంకర్ కోరారు. సర్పంచ్ హలీమా ఫారుక్ పటేల్ అధ్యక్షతన జరిగిన గ్రామసభలో ప్రజలు ప్రభుత్వ పథకాలపై దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఏపీఓ రమణ, సిసి కృష్ణ, వ్యవసాయ విస్తీర్ణ అధికారులు ప్రసాద్, కవిత, రాజయ్య, గ్రామ కార్యదర్శి అమ్రిన్, అంగన్వాడీ కార్యకర్తలు ఆశలు పాల్గొన్నారు.

బోధన్ : పట్టణంలోని 28, 30 వార్డులలో బుధవారం మున్సిపల్ చైర్మన్ తూము పద్మావతి ప్రజాపాలన సభలో పాల్గొని కాలనీవాసుల నుంచి దరఖాస్తుల స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ప్రజాపాలన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిందని, కావున ప్రజలు తమకున్న సమస్యలను పరిష్కరించడానికి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. ఇది నిరంతర ప్రక్రియ అని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ ఖమర్ అహ్మద్, మున్సిపల్ మేనేజర్ నరేందర్, కౌన్సిలర్లు శరత్‌రెడ్డి, వలివుద్దీన్, ఆదిల్ తదితరులు పాల్గొన్నారు.

దోమకొండ : మండలంలోని సంగమేశ్వర్ గ్రామంలో ప్రజాపాలన కాంగ్రెస్ అభయహస్తం గ్యారెంటీల దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథిగా జడ్పిటిసి తీగల తిరుమలగౌడ్, తహసీల్దార్ సంజయ్‌రావ్ ఆధ్వర్యంలో పాల్గొని దరఖాస్తుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించి రసీదులను వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రజా పాలన అభయహస్తం ఆరు గ్యారెంటీలు అమలును అర్హులైన పేదలకు పారదర్శకంగా అందించాలనే ఉద్దేశ్యంతో ప్రజాపాలన కార్యక్రమం ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నామని తెలిపారు. దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ డిసెంబర్ 28 నుంచి జనవరి 6వ తేదీ వరకు పది రోజులు దరఖాస్తులను స్వీకరిస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నరేష్, వైస్ ఎంపీపీ పుట్ట బాపురెడ్డి, మండల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, తహసీల్దార్ సంజయ్‌రావు, ఎంపీఓ తిరుపతిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు నాయిని ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీ సెక్రటరీ రాహుల్, ఆశావర్కర్స్, సీఏలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మూడు గ్రామాల్లో ప్రజా పాలన ప్రారంభించిన ప్రజాప్రతినిధులు

నాగిరెడ్డిపేట్ : మండలంలోని జలాల్‌పూర్, మాల్‌తుమ్మెద, వాడి గ్రామాలలో ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జెడ్పిటిసి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలతో పాటు ఇంకేమైనా సమస్యలుంటే దాని కొరకు ప్రజాపాలనలో ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజుదాస్, ఆయా గ్రామాల సర్పంచులు కృష్ణ, అనూష, ప్రతిభ, శ్రీనివాస్‌రెడ్డితోపాటు ఎంపిటిసి నారాయణ, విమలవ్వ, గుర్రాలలక్ష్మితో పాటు ఆయాగ్రామాల పంచాయతీ సెక్రటరీలు గ్రామస్తులు పాల్గొన్నారు.